జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
జన్మదిన శుభాకాంక్షలు ....ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు...
కోర్టు నోటీసులు/పబ్లిక్/ కంపెనీ నోటీసులు
మొదలగు ప్రకటనల కోసం
☏ 8886022523,9000621111
9948725373
నెంబర్లలో సంప్రదించగలరు

సంపుటి 7 సంచిక 202 | హైదరాబాద్, అక్టోబరు 03 మంగళవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# అధికార పీఠాన్ని అప్పగిస్తున్న ఓటుబ్యాంకు..

## కాంగ్రెస్ సహా అందరి దృష్టి వారిపైనే..

ఢిల్లీ, అక్టోబర్ 02: ఆ ఓటు బ్యాంకుపై ఇప్పుడు అన్ని రాజకీయ పార్టీలు దృష్టి పెట్టాయి. ఇన్నాళ్లుగా విస్మరించిన వెనుకబడిన వర్గాలే ఇప్పుడు అధికారాన్ని సాధించడంలో కీలకంగా మారాయి. 80వ దశకంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీకి వెన్నెముకలా నిలిచిన బీసీ ఓటర్లు.. దేశవ్యాప్తంగా 90వ దశకం నుంచి నిర్ణయాత్మక శక్తిగా ఎదిగారు. మండల్ కమిషన్ సిఫార్సుల లాలూ ప్రసాద్ యాదవ్, నితీష్ కుమార్ వంటి బీసీ నేతలు దేశ రాజకీయాల్లో ఎదిగారు. ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో కులం ఆధారిత రాజకీయ పార్టీలు సమాజ్‌వాదీ, ఆర్జేడీ, బీఎస్పీ, జేడీ(యూ) బలోపేత మయ్యాయి. తాజాగా 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సొంతంగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగినంత మెజారిటీ సాధించడం వెనుక కూడా ఓబీసీ ఓటుబ్యాంకే కీలకంగా మారింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఓబీసీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తం కావడంతో ఆ ఓటుబ్యాంకు ఆయన వెంట నడిచొచ్చింది. మరోసారి గెలిచేందుకు కూడా ఓబీసీ ఓటుబ్యాంకుపైనే ఆ పార్టీ ఆశలు పెట్టుకుంది. గత మూడు, నాలుగు దశాబ్దాల్లో ఓబీసీ ఓటుబ్యాంకుకు మెల్లమెల్లగా దూరమవుతూ వచ్చిన కాంగ్రెస్ కూడా ఇప్పుడు ఆ వర్గాన్ని దరిచేసుకునే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. వివిధ రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల సంగతి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మొత్తంగా దేశవ్యాప్తంగా అన్ని పార్టీలు ఓబీసీ ఓటుబ్యాంకు పైనే కన్నేశాయి.



**అతిపెద్ద ఓటుబ్యాంకు..**

రాజకీయాల్లో కులాలు, మతాలు ఆధారంగా ఓటుబ్యాంకు రాజకీయాలు చేయడం కొత్తేమీ కాదు. ఈ క్రమంలో దళితులను, గిరిజనులను, ముస్లిం మైనారిటీ వర్గాలను ఓటుబ్యాంకుగా మార్చుకుని కాంగ్రెస్ సహా అనేక పార్టీలు గెలుపొందుతూ వచ్చాయి. అల్పసంఖ్యాకంగా ఉన్న బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య సామాజికవర్గాలు సైతం కొన్ని పార్టీలకు ఓటుబ్యాంకుగా పనికొచ్చాయి. కానీ దేశ జనాభాలో జనాభాలో 50% కంటే ఎక్కువగా ఉన్న ఇతర వెనుకబడిన వర్గాలు (ఓబీసీ)ను మాత్రం ఓటుబ్యాంకుగా మార్చుకోవడంలో ఏ పార్టీ సఫలం కాలేదు. వృత్తుల ఆధారంగా అనేక కులాల సమాహారంగా ఉండడం, రాజకీయ చైతన్యం విషయంలో కులాల మధ్య వ్యత్యాసాలు ఉండడం వంటి కారణాలతో గంపగుత్తగా అందరినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావడం సాధ్యపడలేదు. చివరకు ఓబీసీ - మండల్ ఉద్యమాలతో రాజకీయాలు చేసిన సమాజ్‌వాదీ, రాష్ట్రీయ జనతా దళ్ వంటి పార్టీలు సైతం ఓబీసీ వర్గాలన్నింటినీ ఆకట్టుకోలేక పోయాయి. ఓబీసీల్లో సంఖ్యాబలం ఎక్కువగా ఉన్న యాదవ, కుర్మ వంటి సామాజికవర్గాలే ఈ పార్టీలకు వెన్నుదన్నుగా నిలిచాయి.

**హిందీ మాట్లాడే రాష్ట్రాల్లో ఓబీసీలు..**

కానీ దశాబ్దకాలంగా దేశ రాజకీయాల్లో ఓబీసీల రాజకీయ ప్రాబల్యం పెరిగింది. తదనుగుణంగా ప్రాధాన్యత, ప్రాతినిథ్యం కూడా పెరుగుతోంది. 2014లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోదీ, బీజేపీ ప్రధాని అభ్యర్థిగా అడుగుపెట్టినప్పటి నుంచి పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. దేశంలో ముఖ్యంగా హిందీ మాట్లాడే రాష్ట్రాల్లో ఓబీసీ సామాజికవర్గంలో ఆయనకు విశేష ఆదరణ కనిపించింది. తనను అధికారంలోకి తెచ్చిన ఓబీసీలకు ప్రయోజనం కల్పించడం కోసం ప్రధాని మోదీ నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్‌వార్డ్ క్లాసెస్ (ఎన్సీబీసీ)కి రాజ్యాంగబద్ధత కల్పించారు. పూచీకత్తు అవసరం లేని ముద్ర రుణాల పథకాన్ని ఓబీసీలను దృష్టిలో పెట్టుకుని ప్రవేశపెట్టారు.

**(మిగతా 2లో..)**

# నేడు తెలంగాణలో మోదీ 'హైస్పీడ్' పర్యటన..



హైదరాబాద్, అక్టోబర్ 2: ఒక్క రోజు గ్యాప్.. వరుసగా రెండోసారి తెలంగాణలో సుడిగాలి పర్యటన చేయనున్నారు ప్రధాని నరేంద్ర మోదీ. అక్టోబర్ 3వ తేదీన నిజామాబాద్ జిల్లా పర్యటనకు వస్తున్న ప్రధాని మోదీ.. వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలలో పాల్గొననున్నారు. ఇక ఆ షెడ్యూల్‌కు సంబంధించి పూర్తి మినిట్ టూ మినిట్ వివరాలు ఇలా ఉన్నాయి.. మీరూ ఓ లుక్కేయండి.

షెడ్యూల్ వివరాలు ఇలా ఉన్నాయి..

మధ్యాహ్నం 2:10 నిమిషాలకు.. బీదర్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్న ప్రధాని మోదీ,2:55 నిమిషాలకు.. బీదర్ ఎయిర్‌పోర్ట్ నుంచి బయల్దేరి ప్రత్యేక హెలికాప్టర్‌లో నిజామాబాద్‌కు చేరుకుంటారు,3:00 నుంచి 3:35 గంటల వరకు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారు,3:45 నుంచి 4:45 గంటల వరకు పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొంటారు,4:55 గంటలకు నిజామాబాద్ నుంచి బయలుదేరి 5:45 గంటలకు బీదర్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్న మోదీ.. అనంతరం ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు.

**మోదీ ప్రారంబించనున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలు..**

నిజామాబాద్ పర్యటనలో 8 వేల 21కోట్ల అభివృద్ధి పనులను ప్రజలకు అంకితం చేస్తారు.రామగుండంలో నిర్మించిన 8 వందల మెగావాట్ల ఎన్టీపీసీ విద్యుత్ ప్లాంట్‌ను ప్రారంభిస్తారు.అల్ట్రా సూపర్ క్రిటికల్ సాంకేతికతను ఈ ప్రాజెక్టులో ఉపయోగించడం జరిగింది.ఈ ప్రాజెక్టులో బొగ్గు వినియోగం తక్కువ.. విద్యుత్ ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది.1360కోట్లతో 496 బస్తీ దావాఖానాలకు, 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్‌లను మోదీ ప్రారంభిస్తారు అలాగే ప్రతీ జిల్లాలో నిర్మించే పనులను మోదీ వర్చువల్‌గా ప్రారంభిస్తారు.305 కోట్లతో నిర్మితమైన రైల్వే విద్యుత్ లైన్‌ను ప్రజలకు అంకితం చేస్తారు.కొమురవెల్లి దేవస్థానం వద్ద రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయనుంది కేంద్రం

# ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగకు ఓటు వేద్దామా..?

## మంత్రి కేటీఆర్



సూర్యాపేట : రాష్ట్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ తిప్పికొట్టారు. ఆ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన దొంగకు ఓటు వేద్దామా? అని ప్రజలను మంత్రి కేటీఆర్ అడిగారు. సూర్యాపేటలో ఐటీ హబ్‌ను ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.ఈ దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి 11 సార్లు అవకాశం ఇచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు. మళ్లీ ఒకసారి చాన్స్ ఇవ్వండి అని అడుగుతున్నారు. కాంగ్రెస్ పరిపాలనలో కాలిపోయే మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు. ఎరువులు, విత్తనాలను పోలీసు స్టేషన్‌లో ఉంచి పంచిపెట్టిన దుస్థితి. ఇలాంటి వారికి ఓట్లు వేద్దామా..? ఓటుకు నోటు ఇస్తూ అడ్డంగా దొరికిపోయిన దొంగకు ఓటు వేద్దామా? అలాంటి వారికి ఓటేస్తే రాష్ట్రాన్ని దోచుకుంటారు. ఒక్కోసీటుకు ఒక్కో రేటు పెట్టి అమ్ముకుంటున్నాడు. రేపు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అమ్ముకుంటాడో లేదో ఆలోచించండి. కేసీఆర్ నాయకత్వంలో 75 ఏండ్లలో ఎవరూ చేయని పనులు చేసుకుంటున్నాం.

**(మిగతా 2లో..)**

# జనాభా ప్రాతిపదికన ప్రజలకు హక్కులు దక్కాలి: రాహుల్ గాంధీ



పట్నా : బిహార్ ప్రభుత్వం కుల గణన వివరాలు విడుదల చేసిన క్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు వారి జనాభా ఆధారంగా హక్కులను అందచేయా లని రాహుల్ పేర్కొన్నారు. బిహార్ ప్రభుత్వం చేపట్టిన కుల గుణన దేశంలో కుల గణాంకాలు తెలియాల్సిన ప్రాధాన్యతను తెలియచెప్పిందని వ్యాఖ్యానించారు. బిహార్‌లో కుల గణన ఆధారంగా రాష్ట్రంలో ఓబీసీ, ఈబీసీ జనాభా 63 శాతం కాగా, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీల జనాభా 84 శాతంగా వెల్లడైంది.కేంద్ర ప్రభుత్వంలో పనిచేసే మొత్తం 90 మందిలో కేవలం ముగ్గురే ఓబీసీలు..వీరు దేశ బడ్జెట్‌లో కేవలం 5 శాతాన్నే నిర్వహిస్తున్నారు..అందుకే దేశంలో కుల గణాంకాలు తెలుసుకోవాలని రాహుల్ ట్వీట్ చేశారు. ఆర్టికల్ 370, ఆర్టికల్ 35ఎ లను రద్దు చేయడం బిజెపి ప్రభుత్వం చేసిన అతిపెద్ద తప్పు అని అన్నారు. చాలా ఏళ్లుగా కొన్ని రాజకీయ తప్పిదాలు రాష్ట్రాన్ని ముందుకు నడిపించడానికి బదులుగా వెనక్కి నెట్టాయని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తొమ్మిదేళ్లలో ఆర్టికల్ 370, ఆర్టికల్ 35 ఎలను రద్దు చేసి అతిపెద్ద తప్పు చేసిందని ధ్వజమెత్తారు.

# నెరవేరుతోన్న సిద్ధిపేట ప్రజల దశాబ్దాల కల..

**రైలు కూత పెట్టే సమయం వచ్చేసింది**




సిద్ధిపేట ప్రజల దశాబ్దాల కల నెరవేరేందుకు సమయం ఆసన్నమైంది. సొంత గడ్డపై రైలు ఎక్కాలన్న ప్రజల చిరకాల స్వప్నం సాకారమయ్యే సమయం రానే వచ్చేసింది. నేటి నుంచి సికింద్రాబాద్ - సిద్ధిపేట మధ్య తొలి రైలు కూత పెట్టనుంది. మెదక్ జిల్లా మనోహరాబాద్ - కరీంనగర్ జిల్లా కొత్తపల్లి రహదారిలో కీలక మైలురాయి మంగళవారం ప్రారంభం కానుంది. సిద్ధిపేట నుంచి సికింద్రాబాద్ వరకు పుష్ పుల్ రైలు సేవలు అందుబాటులో ఉంటాయి. రెండు ప్యాసింజర్ రైళ్లు రేపటి నుంచి సికింద్రాబాద్, సిద్ధిపేటల మధ్య పరుగులు పెట్టనున్నాయి. నిజానికి తొలుత కాచిగూడ - సిద్ధిపేట మధ్య రైలును నడిపించాలని భావించారు.అయితే సికింద్రాబాద్ నుంచే ప్రజలు పెద్ద ఎత్తున వస్తారన్న కారణంతో సికింద్రాబాద్ నుంచి రైలు సేవలు ప్రారంభించేందుకు అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇదిలా ఉంటే ఇంతకీ ఈ రైలు ఏయే స్టేషన్స్‌లో ఆగుతుంది.? ధర ఎంత.? రైలు జర్నీ షెడ్యూల్ ఏంటి.? లాంటి పూర్తి వివరాలు మీకోసం.. సికింద్రాద్ నుంచి సిద్ధిపేటకు రైలు మార్గం మొత్తం 116 కిలోమీటర్ల మేర ఉండనుంది. సికింద్రాబాద్‌లో బయలుదేరే ప్యాసింజర్ రైలు మల్కాజిగిరి, కెవలరీ బ్యారక్స్, బొల్లారం, గుండ్లపోచంపల్లి, మేడ్చల్, మనోహరాబాద్, నాచారం, బేగంపేట, గజ్వేల్, కొడకండ్ల, లకుడారం, దుద్దెడ, సిద్ధిపేట స్టేషన్స్‌లో ఆగతుంది. ఇక సికింద్రాబాద్ నుంచి సిద్ధిపేట వరకు రైలు ఛార్జీ రూ. 60గా ఉండనున్నట్లు తెలుస్తోంది.ఇక తొలుత రైలు నెంబర్ 07483 సిద్ధిపేటలో ఉదయం 6.45 గంటలకు బయలుదేరి 10.15 గంటలకు సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది.

జై భీమ్
పూలే, అంబేడ్కర్ చెప్పినట్లుగా అత్యధిక జనాభా ఉన్న మనం రాష్ట్రాన్ని పరిపాలించాలి.
గడచిన 74 సంవత్సరాలు పాలకులు మనల్ని రిప్రజెంటేషన్‌ల ద్వారా అడుక్కునేటట్లు చేశారు.
ఈ సంప్రదాయానికి చరమగీతం పాడి, మన రాష్ట్రాన్ని మనమే పాలించే విధంగా తయారవ్వాలి.
మన ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం మాత్రమే కావాలి
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

# ఘనంగా మాస్టర్ కీ, స్నేహ టీవీ ఛానల్ల పాత్రికేయుల ఆత్మీయ సమావేశం...








హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):తెలుగు రాష్ట్రాల స్నేహ, మాస్టర్ కీ ఛానల్ పాత్రికేయుల ఆత్మీయ సమావేశం హైదరాబాద్ చింతల్ బస్తీ లోని ఆర్య వైశ్య సదన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు ఐఆర్ఎస్, విఆర్ఎస్ మాస్టర్ కీ ఛానల్ నూతన సి. ఈ .ఒ నీలం రాంబాబు నాయుడు తో కలిసి రెండు తెలుగు రాష్ట్రాల పాత్రికేయులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ ఛానల్ లో పనిచేస్తున్న పాత్రికేయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి వార్తలను కవర్ చేయాలి, సమాజ హితానికి, ఛానల్ అభివృద్ధి కోసం రిపోర్టర్ లు చేయాల్సిన గురుతర బాధ్యతలను అందరికి గుర్తు చేశారు. ఒక మంచి రిపోర్టర్ గా ఎదగాలంటే ఎలాంటి వార్తలను కవర్ చేయాలో తెలిపారు. ఒక రిపోర్టర్ అవినీతి రహితంగా ఉంటే సమాజంలో ఎంత గొప్ప పేరు ప్రఖ్యాతులు వస్తాయో అందరు గుర్తెరిగి పనిచేయాలన్నారు. పారదర్శకంగా పనిచేసిన ప్రతీ రిపోర్టర్ అత్యున్నత స్థాయికి చేరుకుంటాడని, ఛానల్ తరపున పూర్తి స్వేచ్ఛ ఇచ్చినప్పుడు నిజాయితీగా పనిచేయడం ప్రతీ పాత్రికేయుడి బాధ్యత అన్నారు. నియోజకవర్గానికి ఒకరిని ఛానల్ యజమానిని చేయాలన్న సత్సంకల్పంతో వికేంద్రీకరణ పద్ధతిలో ఛానల్ ను ఏర్పాటు చేశామన్నారు. బహుజనులలను ఛానల్ యజమానులను చేయడమే మాస్టర్ కీ ముఖ్య ఉద్దేశ్యం అని, తెలుగు రాష్ట్రాలలో ఛానల్ అభివృద్ధి చెందిన తరువాత మిగతా రాష్ట్రాలలో కూడా ఛానల్ అభివృద్ధి కి కృషి జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్క రిపోర్టర్ సమాజంలో జరుగుతున్న మంచి, చెడులను ప్రజల ముందుంచే బాధ్యతను ఇకనుండి నూతన సి ఈ ఒ రాంబాబు ఆధ్వర్యంలో అందరు రిపోర్టర్లు బాధ్యతగా పనిచేయాలన్నారు. అవినీతికి దూరంగా ఉంటూనే ఛానల్ రెవెన్యూను పెంపొందించి ఛానల్ అభివృద్ధికి తద్వారా తమ సొంత వృద్ధికి కూడా రిపోర్టర్లు పాటుపడాలని ఆయన తెలిపారు. ఛానల్ నూతన సి ఈ ఒ నీలం రాంబాబు నాయుడు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్ట్ లు అవినీతి రహితంగా, పారదర్శకంగా పనిచేస్తే సత్ఫలితాలు పొందవచ్చని, ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడే మీడియా లో పనిచేస్తున్న జర్నలిస్ట్ లుగా సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మాస్టర్ కీ ఛానల్ రిపోర్టర్ గా ,సమాజంలో నివసిస్తున్న ప్రతీ ఒక్కరికి కొన్ని హక్కులను, బాధ్యతలను రాజ్యాంగం కల్పించిందని వాటిని ప్రజలకు అందకుండా కప్పిపెట్టారని ఆ సామాన్యుడి హక్కులను, వనరులను, అవకాశాలను ప్రజల ముందుంచే గురుతర బాధ్యత రానున్న రోజుల్లో మాస్టర్ కీ ద్వారా సాకారం కావాలని, వారి హక్కులను వారు పొందే వరకు మాస్టర్ కీ ఛానల్ రిపోర్టర్ గా సమాజ హితానికి ప్రతీ ఒక్కరు బాధ్యతతో పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ కీ ఛానల్ ఎపి ఇంచార్జ్ గురజాల శ్రీనివాస్ రావు రిపోర్టర్లకు పలు విలువైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కటికల శివ భాగ్యారావు నూతన సీఈవో నీలం రాంబాబు నాయుడు, గురజాల శ్రీనివాస్ రావు తో పాటు తెలంగాణ ఇంచార్జ్ హరినాథ్ గుప్తా, ఛానల్ ఇన్ పుట్ ఎడిటర్ దుర్గాప్రసాద్, రిపోర్టర్ల కొ ఆర్డినేటర్ వెంకటేష్ రెండు తెలుగు రాష్ట్రాల మాస్టర్ కీ, స్నేహ ఛానల్ రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అధికార పీఠాన్ని అప్పగిస్తున్న ఓటుబ్యాంకు..

(మొదటి పేజీ తరువాయి)

2019లో మరోసారి అధికారంలోకి వచ్చాక కేంద్ర మంత్రివర్గంలో చరిత్రలో ఎప్పుడూలేనంత పెద్ద సంఖ్యలో 26 మంది ఓబీసీ నేతలకు చోటు కల్పించారు. చేతి వృత్తులపై ఆధారపడే ఓబీసీ వర్గాలకు చేయూతనిచ్చేందుకు పీఎం-విశ్వకర్మ పథకాన్ని తీసుకొచ్చారు. 'విశ్వకర్మ యోజన' ద్వారా వడ్రంగులు, కుమ్మరులు, స్వర్ణకారులు, కమ్మరి వంటి చేతివృత్తుల కులాలు, కళాకారులు ప్రయోజనాలు అందుకోనున్నారు. ఈ వర్గాలు రాజకీయాల్లో అత్యంత నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురై ఉన్నారు.

**బీజేపీలో ఓబీసీకి పెద్దపీట..**

ప్రభుత్వపరంగానే కాదు, పార్టీలోనూ ఓబీసీలకు ప్రాధాన్యత పెంచుతూ వచ్చారు. బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయాధ్యక్షుడిగా డా. కే. లక్ష్మణ్ వంటి విద్యాధికుడికి బాధ్యతలు అప్పగించారు. ఆయనకు బీజేపీలోనే అత్యున్నత నిర్ణయాత్మక విభాగమైన పార్లమెంటరీ బోర్డులో సభ్యుడిగా, పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీలో సభ్యుడిగా నియమించారు. సాధారణంగా రాజకీయ పార్టీలు తమకు భారీగా భూరి విరాళాలు ఇచ్చే పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, బడాబాబులకు రాజ్యసభ సభ్యత్వాన్ని ఇస్తుంటాయి. బీజేపీ గత పదేళ్లలో సామాజిక సమీకరణాలకు పెద్దపీట వేస్తూ లక్ష్మణ్ వంటి నేతలను రాజ్యసభకు పంపించింది. 'సబ్ కా సాత్ - సబ్ కా వికాస్ - సబ్ కా విశ్వాస్' నినాదంతో అన్నివర్గాలను కలుపుకుపోతూ ఓబీసీలపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వచ్చింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లోనూ ఓబీసీల ఆదరణతో మరోసారి గెలుపొందాలని భావిస్తోంది. కొన్ని అంచనాల ప్రకారం 2009లో కాంగ్రెస్ పార్టీకి 24 శాతం ఓబీసీ ఓట్లు రాగా ఆ ఏడాది బీజేపీకి 22 శాతం ఓబీసీ ఓట్లు వచ్చాయి. 2014 లోక్‌సభ ఎన్నికల్లో 34 శాతం ఓబీసీ ఓట్లు బీజేపీకి రాగా, కాంగ్రెస్‌కు 15 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. ఇక 2019లో బీజేపీకి ఓబీసీ ఓట్ల శాతం మరింత పెరిగి 44 శాతానికి చేరుకోగా, ఓబీసీ ఓట్లలో కాంగ్రెస్‌కు కేవలం 15 శాతం మాత్రమే వచ్చాయి.

**ఓబీసీ ఓట్లకు కాంగ్రెస్ గాలం..**

80వ దశకం వరకు ప్రభుత్వాన్ని



ఏర్పాటుచేయడానికి అవసరమైన సంఖ్యాబలాన్ని సొంతంగానే గెలుచుకుంటూ వచ్చిన కాంగ్రెస్ పార్టీ, 90వ దశకం నుంచి పతనం వైపు అడుగులు వేసింది. మండల్ ఉద్యమం, ఓబీసీల్లో పెరిగిన రాజకీయ చైతన్యం కారణంగా ఆ వర్గాలు కాంగ్రెస్‌కు దూరమై, ప్రాంతీయపార్టీల పరం అయ్యాయి. ఈ లోటును ఆ పార్టీ ఇదివరకు గుర్తించిందో లేదో కానీ ఇప్పుడు రాహుల్ గాంధీ ఓబీసీ రాగం అందుకున్నారు. ఓబీసీ జనాభా శాతంపై కచ్చితమైన లెక్కలు లేనప్పటికీ అనేక పెద్ద రాష్ట్రాల్లో 50% మించి జనాభా ఓబీసీలదే అన్న విషయంలో ఎవరికీ సందేహం లేదు. అంత పెద్ద ఓటుబ్యాంకును విస్మరించినా, నిర్లక్ష్యం చేసినా గెలుపు అందుకోవడం సాధ్యం కాదని ఆయన గ్రహించినట్టు కనిపిస్తోంది. 50 శాతం మించిన ఓబీసీలను, 50 శాతం వరకు ఉన్న మహిళలను ఆకట్టుకునే ప్రయత్నాల్లో బీజేపీ పావులు కదుపుతున్న వేళ, ఆయన తాజాగా పార్లమెంటులో పాస్ చేసిన మహిళా రిజర్వేషన్ల బిల్లులో ఓబీసీ మహిళలకు చోటు లేదన్న విషయాన్ని ఎత్తి చూపుతున్నారు. అలాగే తాము అధికారంలోకి రాగానే జనగణనలో కులగణన చేపడతామంటూ హామీలు గుప్పిస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని కాంగ్రెస్ నిర్వహించిన 'జన్ ఆక్రోశ్' యాత్రలో ప్రసంగిస్తూ ఓబీసీలకు రాజ్యాధికారం ఇవ్వడంలో బీజేపీ విఫలమైందని ఆరోపించారు. ఓబీసీల సంక్షేమం కోసం బీజేపీ సర్కారు చేసిందేమీ లేదని విమర్శించారు.

**'కులం' మాత్రమే ప్రామాణికం..**

ఇదంతా సరే.. కానీ కాంగ్రెస్ గతంలోకి ఓసారి తొంగిచూస్తే, 1951లో నాటి ప్రధాన మంత్రి, రాహుల్ గాంధీ ముత్తాత జవహర్‌లాల్ నెహ్రూ కులగణనను వ్యతిరేకించారు. 1980లో రాహుల్ నానమ్మ ఇందిరా గాంధీ మండల్ కమిషన్ నివేదికను పక్కనపెట్టారు. రాహుల్ తండ్రి రాజీవ్ గాంధీ మండల్ కమిషన్ నివేదికపై నాటి పార్లమెంటులో జరిగిన చర్చలో ప్రతిపక్ష నేత హోదాలో మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రయోజనాలు అందించేందుకు 'కులం' మాత్రమే ప్రామాణికం కారాదు అని తెగేసి చెప్పారు. అంతేకాదు, అప్పటి వీపీ సింగ్ ప్రభుత్వం కులం పేరుతో సమాజంలో విభజన తీసుకొస్తోందని అంటూ నిందించారు. ఓబీసీలకు విద్య, ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్లు కల్పించడాన్ని వ్యతిరేకించిన ఆ పార్టీ కొన్ని దశాబ్దాలుగా తమ వైఖరిలో మార్పును ప్రదర్శించలేదు. కానీ చివరకు ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న ఓటుబ్యాంకు దూరమయ్యాక, తమ పొరపాటును గ్రహించినట్టు అర్థమవుతోంది. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుపుకోనున్న రాష్ట్రాల్లో తెలంగాణలో ఓబీసీ జనాభా 50 శాతం కంటే ఎక్కువగా ఉండగా.. రాజస్థాన్‌లో దాదాపు 48 శాతం, మధ్యప్రదేశ్‌లో 50 శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 45 శాతం వరకు ఓబీసీలు ఉన్నారు. అందుకే రాహుల్ స్వరంలో మార్పు, తేడా కనిపిస్తోంది. కానీ ఇన్నాళ్లుగా దూరమైన ఓబీసీలపై ఇప్పటికిప్పుడు ప్రదర్శిస్తున్న ప్రేమతో ఆకట్టుకోవడం సాధ్యమేనా అన్నదే అసలైన ప్రశ్న.

**తెలంగాణలోనూ ఓబీసీలే కీలకం**

త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుపుకోనున్న తెలంగాణలోనూ ఓబీసీ ఓట్లే పార్టీల రాజకీయ భవితవ్యాన్ని తేల్చనున్నాయి. ఓబీసీలు గంపగుత్తగా ఒకవైపు నిల్చుంటే కచ్చితంగా మిగతా వర్గాల ఓటుబ్యాంకు మొత్తం ఒకవైపుకు తీసుకొచ్చినా సరే ఎదుర్కోవడం సాధ్యపడదు. ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల్లో ఓబీసీలకు రాజకీయాల్లో ప్రాతినిధ్యం, ప్రాధాన్యత పెరిగాయి. ఫలితంగా ఓబీసీలు తెలుగుదేశం పార్టీకి వెన్నెముకలా నిలిచారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఆ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బలహీనపడ్డ తర్వాత క్రమంగా ఆ ఓటుబ్యాంకు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)తో పాటు ఇతర పార్టీలకు తరలి వెళ్లింది. అయితే కాంగ్రెస్ మాత్రం ఓబీసీల నుంచి పెద్దగా ఆదరణ పొందలేకపోయింది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత తెలంగాణ ప్రాంతంలో కాంగ్రెస్ సగం కంటే ఎక్కువ సీట్లు ఎప్పుడూ గెలుచుకోలేకపోయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సమయంలో సైతం తెలంగాణ ప్రాంతంలో కాంగ్రెస్ సగం సీట్ల కంటే తక్కువకే పరిమితమైంది. ఇందుక్కారణం ఈ ప్రాంతంలోని ఓబీసీ ఓటర్లు కాంగ్రెస్‌కు దూరం కావడమే.

**జాబితా ప్రకటించే వరకు ఎదురుచూసి..**

తాజాగా ఉదయ్‌పూర్ డిక్లరేషన్ పేరుతో సామాజిక సమతూకం పాటిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, ఆ మాట ప్రకారం కనీసం 34 సీట్లైనా ఓబీసీలకు ఇవ్వాలన్న డిమాండ్‌తో ఢిల్లీ చేరుకున్న తెలంగాణ కాంగ్రెస్ ఓబీసీ నేతలకు అధిష్టానం పెద్దల నుంచి అపాయింట్మెంట్ కూడా దొరకలేదు. ఇది ఆ వర్గం నేతల్లో, కార్యకర్తల్లో తీవ్ర అసహనాన్ని, ఆగ్రహాన్ని కల్గిస్తున్నాయి. చాలామంది నేతలు అభ్యర్థుల జాబితా ప్రకటించే వరకు ఎదురుచూసి, తమకు అవకాశం దక్కకపోతే ఇతర పార్టీల్లోకి దూకేద్దామని ఎదురుచూస్తున్నారు. అధిష్టానం పెద్దలు చెప్పే మాటలకు, వాస్తవ పరిస్థితులకు పొంతన ఉండడం లేదని, ఓబీసీ నేతలకు ప్రాధాన్యత దక్కడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఈ పరిస్థితుల్లో తెలంగాణలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు ఓబీసీల చుట్టే తిరగనున్నాయి అనడంలో అతిశయోక్తి లేదని చెప్పొచ్చు.

# దొంగకు ఓటు వేద్దామా..?

(మొదటి పేజీ తరువాయి)

ఏ ప్రధాని, ఏ సీఎం ఆలోచన చేయని విధంగా రైతుబంధు కింద డబ్బులు జమ చేస్తున్నాం. రైతుల ఖాతాల్లో రూ. 73 వేల కోట్లు జమ చేశాం. 46 లక్షల మందికి ఆసరా పెన్షన్లు ఇస్తున్నాం. దీంతో కేసీఆర్ మా పెద్ద కొడుకు అని వృద్ధులు చెబుతున్నారని కేటీఆర్ గుర్తు చేశారు. దళితబంధులో అవినీతి జరిగిందని ప్రతిపక్షాలు మాట్లాడటం సరికాదని కేటీఆర్ అన్నారు. రోడ్ల మీద చెప్పులు కుట్టే 18 కుటుంబాలకు దళిత బంధు అమలు చేసి ఇచ్చారు జగదీశ్ రెడ్డి. మేం అడగకుండానే మాకు దళితబందు ఇచ్చారని లబ్దిదారులు అంటున్నారని మంత్రి తెలిపారు.

**దేశానికి దరిద్ర్యం కూడా పోతది**

2014కు ముందు కరెంట్ కష్టాలు ఉండే.. నాడు ఎవరైనా చనిపోతే.. అంత్యక్రియలు అయ్యాక స్నానాలకు బావుల వద్దకు పోతే కరెంట్ ఉండేది కాదని కేటీఆర్ గుర్తు చేశారు. బావుల కాడ స్నానం చేయలేని దుస్థితి. రోజు ఆరు గంటల కరెంట్ అన్నారు.. కానీ ఏనాడూ మూడు గంటల కరెంట్ ఇవ్వలేదు. 24 గంటల కరెంట్ వస్తలేదని కోమటిరెడ్డి అంటున్నాడు. 24 కరెంట్ వస్తే రాజీనామా చేస్తానని అంటున్నాడు. అనుమానం ఎక్కువుంది కదా.. మీరు, మీ కాంగ్రెస్ నాయకులు ఎక్కడికి వస్తారో అక్కడికి రండి. బస్సులు మేం పెడుతాం. ఖర్చు మాదే. సూర్యాపేట జిల్లాలోని లేదా రాష్ట్రంలోని ఏ గ్రామానికి పోతారో మాకు అభ్యంతరం లేదు. ఏ టైంకు పోతారో పోండి. అందరూ మంచిగా లైన్లో నిలబడి కరెంట్ తీగలను గట్టిగా పట్టుకోండి. కరెంటో వస్తుందో లేదో తెలిసిపోతది. దేశానికి దరిద్ర్యం కూడా పోతది. ఈ సిపాయిలు ఇది వరకు ఏదో పీకి పందిరి వేసింద్రు అంటా.. మేం వచ్చి చెడగొట్టమటా. కరెంట్, మంచినీళు ఇవ్వలేని ముఖాలు. సాగునీరు, కరెంట్, మంచినీరు ఇచ్చి కేసీఆర్ బ్రహ్మాండంగా ముందుకు తీసుకెళ్తున్నారు. తిన్నది అరగక పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు.

**కాంగ్రెస్ ఆరిపోయే దీపం లాంటి దిక్కుమాలిన పార్టీ..**

150 ఏండ్ల కింద పుట్టిన కాంగ్రెస్ పార్టీకి వారెంటీ లేకుండా పోయిందని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకు వారెంటీ లేదు. కాంగ్రెస్ పార్టీ ఆరిపోయే దీపం లాంటి దిక్కుమాలిన పార్టీ. ఎటువడితే అటు మాట్లాడుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు రూ. 200 పెన్షన్ ఇవ్వలేనోడు.. ఇప్పుడు 4 వేల పెన్షన్ ఇస్తామంటే నమ్ముదామా..? నమ్మి ఆగం కావొద్దు.. ఆరు దశాబ్దాల పాటు ఆగం చేసినోళ్లు.. ఆరు గ్యారెంటీలు అని డైలాగులు కొడితే నమ్మి మోసపోదామా? వాళ్ల కంటే ఎక్కువ పనులు చేశాం సూర్యాపేటలో అని కేటీఆర్ తెలిపారు.

# గాంధీజీ చూపిన శాంతి అహింస మార్గంలో నడవాలి



చేవెళ్ల అక్టోంబర్ 02,(ప్రజాపాలన):బ్రిటిష్ పాలన నుంచి భారత దేశ ప్రజలను అహింస అనే ఆయుధంతో స్వతంత్ర ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించిన నాయకుడు మహాత్మా గాంధీ అని టిపిసిసి ప్రచార కమిటీ సభ్యుడు పామెన భీమ్ భరత్ అన్నారు.సోమవారం మహాత్మా గాంధీ జయంతి ని పురస్కరించుకొని చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం తాళ్లపల్లి గ్రామంలో టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వహణ సభ్యులు పామేనా భీం భరత్, టీపీసీసీ కార్యదర్శి సురేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పలమకుల జంగయ్య, గారు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, గాంధీ చూపిన శాంతి అహింస న్యాయం మార్గాలలో అందరు నడవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో షాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ వైస్ ప్రసిడెంట్ మాణిక్యంగౌడ్ , డీసీసీ జనరల్ సెక్రెటరీ భార్గవ రామ్,మాజీ సర్పంచ్ లు బర్ల యాదయ్య, సత్యనారాయణ, కేసారం చెన్నయ్య,ముక్కు రవి, సీనియర్ నాయకులు అశ్వక్ పాషా, సంతోష్ రెడ్డి, కృష్ణ రెడ్డి, ఆంజనేయులు, నర్సిములు కేవైసీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కందడ సుదర్శన్,కొత్తూరు రఘు, పుట్ట రాజు, ఆనందు, పోషయ్య, కృష్ణయ్య, ప్రభాకర్, రవీందర్,రాంచంద్రయ్య, ప్రవీణ్,నరేష్ గౌడ్, కుమ్మరి శేఖర్, నర్సిములు, బాలరాజ్, మల్లేష్, అంజయ్య, యాదయ్య, శ్రీరామ్,దయాకర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# డ్రైవర్ పై దాడి చేసి చంపడం దుర్మార్గమైన చర్య




చేవెళ్ల అక్టోబర్ 02,(ప్రజాపాలన): భూత్పూర్ లో డ్రైవర్ పై దాడి చేసి చంపడంపై మొయినాబాద్ డ్రైవర్స్ సిఐటియు యూనియన్ తీవ్రంగా ఖండించింది. సోమవారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల కేంద్రంలో మహబూబ్నగర్ భూత్పూర్ లో డ్రైవర్ పై దాడి చేసి చంపడంపై తీవ్ర నిరసన వ్యక్తం చేసిన మొయినాబాద్ మండల స్కూల్ బస్సు డ్రైవర్స్ యూనియన్ నాయకులు. ఈ సందర్భంగా స్కూల్ బస్సు డ్రైవర్స్ యూనియన్ సిఐటియు మొయినాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు గోపాలకృష్ణ శేఖర్ మాట్లాడుతూ సీసీ ఫ్యూటేజ్ లో క్లియర్ గా కనిపిస్తున్న ప్పటికీ డ్రైవర్ పై అమానుషంగా దాడి చేసి చంపివేయడం దుర్మార్గమైన చర్య ఒకవేల డ్రైవర్ తప్పు చేస్తే శిక్షించడానికి పోలీసులు కోర్టులు ఉన్నాయని చట్టాన్ని చేతిలోకి తీసుకొని డ్రైవర్ను కొట్టి చంపిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలోకోశాధికారి ప్రశాంత్ ఉపాధ్యక్షులు సందీప్ మల్లేష్ శ్రీనివాస్ రెడ్డి సహాయ కార్యదర్శిలు మహేందర్ సుధాకర్ సలహాదారులుగ వెంకట్ రెడ్డి సోషల్ మీడియా ఇన్చార్జి శివశంకర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాత్ముని అహింసా సిద్ధాంతం ప్రపంచానికే ఆదర్శం



సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి: అహింసా సిద్ధాంతంతో ఏదైనా సాధించవచ్చని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు మహాత్మాగాంధీ అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ గ్రంధాలయ చైర్మన్ తోపాజి అనంత కృష్ణ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని గంజిమైదాన్ వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జార్జి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కూన సంతోష్, నాగరాజు, రాజు, రవి, పాషా తదితరులు పాల్గొన్నారు.

## మద్యం విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండలం పోచారం, పోల్కంపల్లి, నాగన్ పల్లి గ్రామలలో గాంధీ జయంతి రోజున నిబంధనలు ఉల్లంగించి మద్యం విక్రయిస్తున్న ముగ్గరిపై కేసు నమోదు చేశారు పోలీసులు. ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన గోగిరెడ్డి నిర్మల భర్త నర్సింహారెడ్డి 45 వృత్తి కిరాణం రాయల్ స్టాగ్ 375 ఎంఎల్ 2, రాయల్ స్టాగ్ 180 ఎంఎల్ 9, ఇంపీరియల్ బ్లూ 375 ఎం.ఎల్ 5, ఐబి 180 ఎం ఎల్ 6, ఓసి 180 ఎం ఎల్ 8, డౌన్ టౌన్ 180ఎం ఎల్ 10. స్వాధీనం చేసుకున్న అనంతరం పోచారం గ్రామానికి చెందిన చింతాకుల లింగమయ్యగౌడ్ తండ్రి మల్లయ్య 52 కిరాణం దుకాణంలో కింగ్ ఫిషర్ బీర్ బాటిల్స్ 15,నాకౌట్ బీర్లు, బీజర్ బాటిల్లు 10 మొత్తం 25 బాటిల్ మద్యం స్వాధీనం చేసుకోవడం జరిగింది. అదేవిధంగా నాగన్ పల్లి గ్రామానికి చెందిన దోనకుల సత్యనారాయణ తండ్రి బాలయ్య 42 వృత్తి కిరాణం కింగ్ ఫిషర్ బీర్ బాటిళ్లు 4,రాయల్ స్టాగ్ 180 ఎం.ఎల్ 2, ఇంపీరియల్ బ్లూ 375 ఎం ఎల్ 2, డౌన్ టౌన్ 1000 ఎం ఎల్ 1 స్వాధీనం చేసుకున్నారు.ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ మైబెల్లి, క్రైమ్ బ్రాంచ్ పోలీసులు నగేష్, చంద్రశేఖర్ లతో కలిసి పక్కా సమాచారం అందుకుని సోదాలు చేసి మద్యాన్ని సీజ్ చేసి విక్రయిస్తున్న వ్యక్తులను ఇబ్రహీంపట్నం స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు. గాంధీ జయంతి రోజు మద్యం అమ్ముతున్న వ్యక్తులను పట్టుకున్నందుకు ఎస్ఐ మైబెల్లి, క్రైమ్ బ్రాంచ్ పోలీసులను అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు



మంచిర్యాల టౌన్, అక్టోబర్ 02, ప్రజాపాలన : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జయంతి వేడుకలను సోమవారం చెన్నూరు నియోజకవర్గం చెన్నూరు పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓ యు జేఏసీ చైర్మన్ చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం భాస్కర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర పోరాటంలో గాంధీ చేసిన శాంతియుత పోరాటలే ఈ దేశానికి ఆదర్శం అని ఆ మహాత్ముని బాటలోనే నడుస్తున్న వాళ్లము గా ఆయన ఆలోచనలు ముందుకు తీసుకొని వెళ్తామని అన్నారు. గాంధీ కల కన్న గ్రామ స్వరాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు. బి ఆర్ ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని ముఖ్యంగా చెన్నూరు నియోజకవర్గ ప్రాంతంలోని గ్రామాలు పూర్తిగా వెనుకబడి ఉన్నాయి అని గారడీ మాటలు చెప్పే కెసిఆర్, కేటీఆర్, బాల్క సుమన్ మాటలు నమ్మకుండా రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భుషణ శర్మ, పాతర్ల నాగరాజు, చెన్నూరి రాజేష్, దుర్గం వెంకట స్వామి, ఆలూరి సంపత్, మంచినీళ్ళ రాజేష్, పడాల మహేష్, అనిల్, మంచిర్యాల జిల్లా విద్యార్థి జేఏసీ చైర్మన్ చిప్పకుర్తి శ్రీనివాస్,తెలంగాణ నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు అనపర్తి యువరాజ్, ఓ యు జేఏసీ నాయకులు రామగిరి శేఖర్,దుర్గం మల్లేష్,తరుణ్, నరేష్,సురేందర్,దేవేందర్, కుమార్,లింగంపల్లి మహేష్, మహేష్, కమల్ సింగ్, సిరాజ్, సుల్తాన్, తగరం రాజు, కృష్ణ, కరీం తదితరులు పాల్గొన్నారు.

## సత్యం, అహింసను ప్రపంచానికి చాటిన మహాత్ముడు గాంధీజీ: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, అక్టోబర్ 2 ప్రజాపాలన, :సత్యం, అహింస లను ప్రపంచానికి చాటిన మహాత్ముడు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, మంచిర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ పెంట రాజయ్యతో కలిసి జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో గల మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమంలో అహింస, సత్యాగ్రహం తో మహాత్మా గాంధీ ముఖ్యపాత్ర పోషించారని, బాపూజీగా, జాతిపితగా, మహాత్మగా నిలిచారని అన్నారు. సహాయ నిరాకరణ, స్వదేశీ వస్త్రధారణ లాంటి అహింస మార్గాలలో స్వాతంత్రం కోసం పోరాటం చేశారని అన్నారు. మహాత్మా గాంధీ అహింసా మార్గాన్ని ఐక్యరాజ్యసమితి గుర్తించి గాంధీ జయంతి రోజున ప్రపంచ అహింసా దినోత్సవంగా ప్రకటించడం గర్వంగా ఉందని అన్నారు. మహాత్మా గాంధీ సత్యం, అహింస మార్గాలను తాను స్వయంగా ఆచరించి ఆదర్శంగా నిలిచారని అన్నారు. మహాత్మా గాంధీ చెప్పిన శుభ్రత ప్రస్తుతం అందరం పాటిస్తున్నామని, గ్రామాల అభివృద్ధి దేశాభివృద్ధి అని చెప్పిన బాపూజీ మాటలు ఆచరిస్తున్నామని అన్నారు. మహనీయులు చూపిన మార్గాలు ఆచరణ నీయమని, ప్రతి ఒక్కరు వారి ఆశయాలు పాటించాలని అన్నారు. అనంతరం అహింసా శాఖాహార ర్యాలీలో పాల్గొన్నారు. శాఖాహారం అమృతాహారం అని, మాంసాహారం వద్దని, శాఖాహారం తిని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి జీవరాశి మనుగడకు సహకరించాలని, మాంసాహారం నిషేధించే పర్యావరణాన్ని కాపాడుకుందాం అని, మొక్కలు నాటి సంరక్షించుకుందామని అన్నారు.జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్ తో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యం ఎల్ ఏ క్యాంప్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ కి ఘనంగా నివాళులు



అశ్వారావుపేట ప్రజా పాలన (ప్రతినిధి) అశ్వారావుపేట మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాడి భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్రాలు అందించిన జాతిపిత మహాత్మా గాంధీ గారి జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఆ మహనీయుడి సేవలను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళు లర్పించారు..హక్కుల సాధనకై శాంతియుత పోరాటమార్గాన్ని ప్రవచించి, ఆచరణలో చూపిన మహాత్మ గాంధీ చిరస్మరణీయులు... ప్రపంచానికి అహింస,సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన గాంధీ మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయం,అనుసరణీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మందపాటి రాజమోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ చిట్టూరి పణీంద్ర, అశ్వరావుపేట టౌన్ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ ,యు ఎస్ ప్రకాష్, రావు సొసైటీ అధ్యక్షులు చెన్నంశెట్టి సత్యనారాయణ, సర్పంచ్ జోస్నాబాయి పెరాయిగూడెం గ్రామ కమిటీ ప్రెసిడెంట్ చెప్పనపల్లి బజారయ్య, నార్లపాటి రాములు,జుజ్జారపు రాంబాబు, చెప్పనపల్లి శ్రీను , కలపాల శ్రీను, గంధం ఆనంద్, తగరం హరి, పార్వతి, వెంకటేశ్వరరావు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలి



మంచిర్యాల టౌన్, అక్టోబర్ 02, ప్రజాపాలన : మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు రక్షణ, ఉద్యోగ భద్రతతో పాటు సంక్షేమం అందించాల్సిన బాధ్యత పాలకులపై ఉందని టి యు డ్బ్యూ జె, ఐ జె యు జిల్లా ప్రధాన కార్యదర్శి పింగిళి సంపత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆర్ ప్రకాష్ రెడ్డి ,కోశాధికారి వంశీకృష్ణ పేర్కొన్నారు. ఐ జె యు, టీ యూ డబ్ల్యూ జె రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపు మేరకు అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున దేశ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలలో భాగంగా సోమవారం మంచిర్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కెట్ రోడ్ లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూల వేసి నివాళులర్పించారు .అనంతరం మహాత్మా గాంధీ విగ్రహం ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమీడియాకు స్వేచ్ఛ ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు . మీడియా స్వేచ్ఛ అంటే యజమాన్యలకు స్వేచ్ఛ కాకుండా జర్నలిస్టులకు స్వేచ్ఛ కల్పించాలని డిమాండ్ చేశారు .మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు రక్షణ చట్టం తో పాటు మీడియా ప్రత్యేక కమీషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు . దేశవ్యాప్తంగా ఉన్న అక్రిడేషన్ కలిగిన ప్రతి జర్నలిస్టులకు రైల్వే పాసు లను పునరుద్ధరించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన ప్రతి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి గృహలక్ష్మీ పథకం కింద ఆర్థిక సహాయం అందించాలని లేనిచో డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ జె యు సభ్యుడు కాసం సతీష్, బిరుదుల దేవరాజు, దెబ్బెట తిరుపతి, కిరణ్ కుమార్, భాస్కర్,ఎర్రం ప్రభాకర్, రమేష్ , సంతోష్, పందిర్ల రాజానర్సు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

### మండలంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరికలు



బోనకల్ అక్టోబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి జల్లి యాకోబు, మందా మదర్ లు మధిర శాసనసభ్యులు సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.పార్టీలో చేరిన వారికి బట్టి విక్రమార్క కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. దళిత బంధు సృష్టికర్త భట్టి విక్రమార్కకి భారీ గజమాలతో సన్మానించి అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమ్మినేని బాబు , మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్యాణపు నాగేశ్వరావు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఉమ్మినేని రమేశ్ ,బూత్ కమిటీ అధ్యక్షులు జట్టెం పుల్లయ్య, ఎస్సి సెల్ అధ్యక్షుడు దారెల్లి వేంకటేశ్వర్లు, గ్రామ నాయకులూ మంద తిరుమలి,మంద వెంకటేష్ ఏసుపోగు బాలకృష్ణ, దాసరి గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మధిర సబ్ జైల్ ఖైదీల సంక్షేమ దినోత్సవం



మధిర అక్టోబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి సబ్ జైల్ గాంధీ జయంతి అలాగే ఖైదీల సంక్షేమ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా మధిర జూనియర్ సివిల్ జడ్జి శ్రీ కార్తిక్ రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మహాత్మ గాంధీ అహింస వాదం వల్ల వాళ్ళు చరిత్రలో మహనీయులు గా మిగిలారని మీరు కూడా మీ ప్రవర్తన లో మార్పు తెచ్చుకొని మంచి పౌరులుగా జీవించాలని అన్నారు. ఖైదీల సంక్షేమం కోసం రాజ్యాంగం లో అనేక సహాయ సౌకర్యాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ దీన్ని వినియోగించుకొని ప్రతి పౌరుడు న్యాయ సహాయం పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా జైళ్ల శాఖ . సూపర్డెంట్ వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. అలాగే ప్రత్యేక అహ్వానితులు గా మధిర తాసిల్దార్ వెంకటేశ్వరావు, డాక్టర్ వెంకటేష్, జైల్ సిబ్బంది మరియు సభాద్యక్షులు గా జైల్ పర్యవేక్షణ అధికారి కుటుంబరాజు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి



సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి : అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని, దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని, అక్రెడిటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాస్ లను పునరుద్ధరించాలని టీయూడబ్లుజే (ఐజేయు) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి డిమాండ్ చేశారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఆవరణలో గల గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్(ఐజేయూ) పిలుపుమేరకు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. సంగారెడ్డి జిల్లాలోని సంగారెడ్డి, సదాశివ పేట, పఠాన్చెరు, అర్ సి పురం, అందోల్, కంది, గుమ్మడి దల తదితర ప్రాంతాలలో జర్నలిస్టులో చాలామందికి ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఐజేయు ఇచ్చిన దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమాన్ని రాష్ట్ర కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నగునూరి శేఖర్, విరహత్ అలీ, రాష్ట్ర కార్యదర్శి ఎంఎకె ఫైజల్ పిలుపునిచ్చారని తెలిపారు. అందుకుగాను సంగారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో ధర్నాలు, నిరసన కార్యక్రమాలు జరిగాయన్నారు. ఆర్డీవో ఆఫీస్, ఎమ్మార్వో ఆఫీస్, గాంధీ విగ్రహాలకు వినతి పత్రం సమర్పించామని చెప్పారు. దేశంలోనీ పాలకవర్గాలు జర్నలిస్టుల హక్కులను హరించి వేస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పత్రికల హక్కులను కాలరాస్తున్నాయన్నారు. పాత్రికేయులపై దాడులు పెరిగిపోతున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా పాత్రికేయుల రక్షణ కోసం చట్టం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మీడియా కౌన్సిల్, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వాలు పాత్రికేయుల రక్షణ కోసం చట్టాలు కట్టుదిట్టంగా అమలు చేయాలని కోరారు. జిల్లా యూనియన్ ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్, సీనియర్ నాయకులు పానుగంటి కృష్ణ, అజిత్ కుమార్, జర్నలిస్టులు అశోక్ రెడ్డి, రాజు, దయానందం, యాదగిరి, అన్వర్, మసూద్ ఖాన్, హాజీ, జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 03,అక్టోబరు 2023

# అభివృద్ధికి 'సింగరేణి' వెలుగులు

తెలంగాణ వస్తే కరెంటు ఉండదని, బతుకులు చీకటిమయమవుతాయన్న వెక్కిరింపులకు దీటైన సమాధానమిస్తూ విద్యుత్తు రంగంలో విప్లవం సృష్టించారు సీఎం కేసీఆర్. రాష్ట్రం ఏర్పడి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడవక ముందే కరెంటు కష్టాలను తీర్చారు. ఇందులో కీలక పాత్ర పోషించిన సంస్థ 'సింగరేణి థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి సంస్థ(జైపూర్)'. రాష్ట్ర అవసరాలకు 12 శాతం విద్యుత్తును సమకూరుస్తున్న ఈ సంస్థ థర్మల్ పద్ధతిలోనే కాక సోలార్ పద్ధతిలోనూ విద్యుత్తును ఉత్పత్తి చేస్తూ తెలంగాణ అభివృద్ధిలో తన వంతు బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తున్నది. దశాబ్దాల స్వరాష్ట్ర సాధన ఉద్యమం వివిధ దశలు దాటుకొని మలిదశ ఉద్యమంగా తెలంగాణ రాష్ట్ర సాధనకు దగ్గరవుతున్న రోజులవి. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో ఉద్యమ నేత కేసీఆర్ నాయకత్వంలో యావత్ తెలంగాణ ఏకమై పిడికిలి బిగించి పోరాడుతున్న రోజులు. తెలంగాణ ప్రజలు ప్రాణత్యాగాలకు సైతం సిద్ధపడి కొనసాగిస్తున్న ఉద్యమ ఉధృతికి ఢిల్లీ పెద్దలు తలొగ్గి రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియకు పూనుకున్న వేళ నాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ఎగతాళి మాటలు నేటికీ గుర్తు. తెలంగాణ వాళ్లకు పాలన చేతకాదన్న ఆంధ్ర అహంకారపు మాటలకు మరో అడుగు ముందుకేసి తెలంగాణ వస్తే కరెంటు ఉండదు, మీ బతుకులు చీకటిమయమే అంటూ వెక్కిరించిన వైనం. అవును, అప్పటికీ గ్రామాల్లో కరెంటు కోతలు భాగ్యనగరంలో పవర్ హాలిడేల పరిస్థితి. దీనితో ఎట్లా నా తెలంగాణ భవిష్యత్తు అన్న పరేషాన్‌లో తెలంగాణ ప్రజానీకం. ఏం మంత్రం వేశారో ఏమో తెలియదు, రాష్ట్రం ఏర్పడి అధికారంలోకి వచ్చి ఆరునెలలు గడవక ముందే కరెంటు కష్టాలు రూపుమాపారు తెలంగాణ బాపు కేసీఆర్. అనతికాలంలోనే కలలో కూడా ఊహించని విధంగా వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు ప్రకటనతో సంచలనం సృష్టించారు. నాటి నుంచి నేటి వరకు పల్లెల్లో, పట్టణాల్లో రెప్పపాటు కాలం కూడా కరెంటు కోత లేకుండా తెలంగాణను యావత్ భారతావనికి టార్చ్‌బేరర్‌గా మార్చిన కేసీఆర్ సంకల్పంలో తనదైన పాత్ర పోషిస్తున్నది సింగరేణి థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి సంస్థ(జైపూర్). 2016 సెప్టెంబర్ నెలలో ఈ సంస్థ ప్రారంభమైంది. ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో ఆంధ్రా ప్రాంతానికి, తెలంగాణకు భిన్నమైన పరిస్థితులు. కాలువ కింది పారకంలో ఆంధ్రాలో లక్షలాది ఎకరాలు పంట పండుతుండగా తెలంగాణ ప్రాంతంలో నూటికి 90 శాతం బోరుబావులు కరెంటు బావుల కింద సాగయ్యేవి. కరెంటు ఉంటే కానీ పంట పండని పరిస్థితి. అందునా రైతులు ఎక్కువగా సాగుచేసే వరికి సాగునీరు అందించేందుకు కరెంటే కీలకం. వానకాలం ఏదోలా గట్టెక్కినా యాసంగిలో రైతన్నలకు నానా తిప్పలు తప్పేవి కావు. ఇగ ఊళ్లల్లో పొద్దున ఆరింటికి పోయిన కరెంటు మల్ల మాపటీల ఆరు దాటినంక వస్తే అదే అదృష్టం. రాజధాని హైదరాబాద్ నగరంలో పరిశ్రమలదీ అదే పరిస్థితి. ఉమ్మడి రాష్ట్రం చివరి రోజుల్లో ఏకంగా వారంలో నాలుగు రోజులకు పైగా పవర్ హాలిడే. ఎన్నో పరిశ్రమలు మూతపడి వేలాది మందికి ఉపాధిని దూరం చేశాయి. ఇక ఎట్టకేలకు ఆరు దశాబ్దాల ఉద్యమ ఆకాంక్షలు నెరవేరి స్వరాష్ట్ర సాధన చేరువైతున్న వేళ నాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి రాష్ట్రం వస్తుందని సంబురపడగానే కాదు కరెంటు లేక చీకటి తెలంగాణగా మారుతుందంటూ చేసిన ఎకిలి ప్రకటన యావత్తు తెలంగాణను ఆలోచనలోకి నెట్టాయి. కానీ రాష్ట్ర అవతరణ అనంతరం ముఖ్యమంత్రి హోదాలో సీఎం కేసీఆర్ అద్భుతాన్ని సృష్టించారు. ఆరు నెలలు తిరగకుండానే కరెంటు కోతలు లేని తెలంగాణను సాధించారు. పవర్ హాలిడేలకే హాలిడే. ఎవరూ ఊహించని విధంగా వ్యవసాయానికి సైతం 24 గంటల ఉచిత విద్యుత్తు ప్రకటన చేసి అమలు చేశారు. కిరణ్‌కుమార్‌రెడ్డి కరెంటు కష్టాలు అంటూ ఎటకారం చేస్తున్న నాడే ఏముంది ఛత్తీస్‌గఢ్ నుంచి రెండు పుల్లలేసి కరెంటు పట్టుకు రావచ్చంటూ నాడు ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ చేసిన ప్రకటన రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి హోదాలో ఒక మాయ లాగా ఎవరూ ఊహించనివిధంగా సుసాధ్యం చేసి చూపించారు. ఇతర రాష్ట్రాల నుంచి ముందస్తు ప్రణాళికలతో రాష్ట్రానికి అవసరం మేర విద్యుత్తు కొనుగోలు చేశారు. భవిష్యత్తు ప్రణాళికలుగా కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల ద్వారానే కొత్త విద్యుత్తు ఉత్పత్తి సంస్థల ఏర్పాటు ద్వారా విద్యుత్తు విషయంలో దేశానికే ఒక దిక్సూచిలా తెలంగాణను తీర్చిదిద్దారు. తెలంగాణ ప్రజానీకానికి కరెంటు కష్టాలను దూరం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పంలో సింగరేణి సైతం తన పాత్ర పోషిస్తున్నది. 2010లోనే ఉమ్మడి రాష్ట్రంలో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి పునాదులు పడ్డా మందకొడిగా సాగుతున్న నిర్మాణ పనులను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్ ప్రత్యేక దృష్టిపెట్టి పనులు వేగవంతం చేశారు. 2016 సెప్టెంబర్‌లో 1200 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యంతో మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్‌టీపీపీ) ప్రారంభమైంది. 2016 నుంచి విద్యుత్తు ఉత్పత్తి ద్వారా సింగరేణి సంస్థకు ఏటా రూ.500 కోట్లకు పైగా లాభాలు ఆర్జిస్తూ పర్యావరణహిత విద్యుత్తు ఉత్పత్తి సంస్థగా గుర్తింపు పొందుతున్నది జైపూర్ పవర్ ప్లాంట్. దేశవ్యాప్తంగా ఉన్న 250కి పైగా థర్మల్ పవర్ ప్లాంట్లలో నంబర్‌వన్ స్థానంలో నిలుస్తూ వివిధ రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు సొంతం చేసుకున్నది. ఇప్పటికే 1200 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి కెపాసిటీతో తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు వినియోగంలో 12 శాతంపైగా సమకూరుస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనలతో మరో 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నది. దీనిద్వారా ఎస్‌టీపీపీ కెపాసిటీ 2000 మెగావాట్లకు చేరుకోనున్నది. ప్రారంభం నాటినుంచి దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న థర్మల్ విద్యుత్తు కేంద్రాల్లో మొదటి స్థానంలో నిలుస్తూ.. రాష్ట్ర అవసరాలకు 12 శాతం విద్యుత్తును సమకూరుస్తూ.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ అవార్డులు సాధిస్తూ.. దేశంలోని 250 పైగా విద్యుత్తు ఉత్పత్తి సంస్థల్లో అగ్రస్థానంలో కొనసాగుతూ%ో% థర్మల్ విధానంలోనే కాక సోలార్ విధానంలోనూ మరింత విద్యుత్తును రాష్ట్ర అవసరాలకు సమకూర్చేలా రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషిస్తున్నది తల్లి సింగరేణి.

# ఉత్తర ప్రగల్భాలకు ఓట్లు రాలేనా..?

తల్లికి తిండి పెట్టనోడు పిన్నమ్మకు బంగారు గాజులు కొనిపెడతాను అన్నట్లు ఉంది ప్రధాని ప్రసంగం. రాష్ట్రాల పునర్విభజన లో భాగంగా నవ్యాంధ్రలో ఆరు సంవత్సరాల క్రిందట వెలసిన కేంద్ర విశ్వవిద్యాలయం నిధులులేక శాశ్విత అధ్యాపకులు లేక ప్రాథమిక పాఠశాలకు ఎక్కువ ఉన్నత పాఠశాలకు తక్కువ అన్నట్లు ఉంది. ఇక తెలంగాణకు సమ్మక్క సారలమ్మ పేరుతో 980 కోట్లతో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తారంట. నిజామాబాద్ రైతాంగం పసుపు బోర్డు ఏర్పాటు చేయమని గత పది సంవత్సరాలుగా డిమాండ్ చేస్తుంటే ఎన్నికలు రెండు నెలల ముందు పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని ఉత్తర ప్రగల్భాలు పలుకుతున్నారు. 2019 ఆగమేఘాల మీద ఎనిమిది శాతం ఉన్న అగ్రవర్ణ పేదలకు పది శాతం రిజర్వేషన్లు కల్పించారు. యాభై ఏడు శాతం పైగా ఉన్న ఒబిసిలను 27 శాతం రిజర్వేషన్లకు పరిమితం చేసి కులగణన చేపట్టకుండా ఇప్పుడు మహిళా రిజర్వేషన్ల పేరుతో నాటకం ఆడుతున్నారు. పన్నెండు లక్షల కోట్లు కార్పొరేటు ఎగవేతదారుల బ్యాంకు రుణాలను రైటాఫ్ చేసి చిన్న సన్నకారు రైతుల రుణాలకు ఇంట్రెస్ట్ సబ్వెన్షన్, ప్రాంప్ట్ రీపేమెంట్ ఇన్సెంటివ్ ఇవ్వకుండా ముక్కుపిండి వసూలు చేస్తున్నది కేంద్ర ప్రభుత్వం. కేంద్రం ప్రవేశ పెట్టిన నూతన విద్యుత్ బిల్లు, సంస్కరణల మూలంగా వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగిస్తున్నారు. అలాగే కేంద్రం ప్రవేశ పెట్టిన మునిసిపల్ మరియు అర్బన్ డెవెలప్మెంట్ లో సంస్కరణల్లో భాగంగా ఆస్తిపన్ను, నీటి పన్ను, చెత్త పన్ను, స్వచ్ఛ భారత్ సెస్ విపరీతంగా పెంచారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చే విధంగా అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కార్పొరేట్ శక్తుల చేతులలో బంది చేస్తున్న దుర్మార్గపు ప్రభుత్వం బీజేపీ నరేంద్రమోదీ ప్రభుత్వం, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రజలను మోసగించారు. ఉద్యోగాలు కల్పన, ఉపాధి భ్రాంతి గానే మిగిలిపోయింది. ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం ఎంత మందికి చేశారు. నోట్ల రద్దు ద్వారా అవినీతి సొమ్మంతా ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి రూ. 15 లక్షలు అకౌంట్ లో వేస్తానన్న మోదీ ఇప్పటికీ ఎంతమంది అకౌంట్లలో రూ. 15 లక్షలు వేశారు. దేశంలో నిరుద్యోగం పెరిగి, ప్రజల ఆదాయ వనరులు తరుగుతున్నాయి. ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఖర్చు, కేటాయింపులు పడిపోతున్నాయి. రైతులు, ఇతర అన్ని తరగతుల్లో ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. ప్రజల అప్పులు పెరుగుతున్నాయి. శత కోటీశ్వరుల అప్పులు రద్దు అవుతున్నాయి. వేళ్ళ మీద లెక్క పెట్టగలిగిన సంఖ్యలో ఉన్న కుబేరుల సంపద అంతులేకుండా పెరుగుతున్నది ఎవరి మద్దతుతో ఇలా జరుగుతున్నది అనే సత్యం ప్రజలు తెలుసుకుంటున్నారు. మోడీ ప్రభుత్వం రాఫెల్ కుంభకోణం రూ. 68 వేల కోట్ల విలువైన రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించి రెండు ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒప్పందంపై పెద్దఎత్తున అవినీతి, మనీ లాండరింగ్, ఆశ్రిత పక్షపాతం, అక్రమాలు, పన్నుల మాఫీల ద్వారా అనుచిత లబ్ధి వంటి ఆరోపణలు వెలువడ్డాయి. రక్షణ పరికరాల సమీకరణ పద్ధతి (డిపిపి) కింద 126 రాఫెల్ యుద్ధ విమానాలను సమకూర్చుకునేందుకు ఫ్రాన్స్‌తో ఒప్పందం కుదిరింది. డసాల్ట్ నుండి హెచ్.ఎ.ఎల్ కు సాంకేతికతను బదిలీ చేసుకుని, దానితో వీటిలో 108 విమానాలను భారత్‌కు చెందిన హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్.ఎ.ఎల్) తయారుచేసి ఇచ్చేలా కూడా అంగీకారం కుదిరింది. ఒప్పందాన్ని కాదని ఆనాడు మోడీ తాజాగా ఒప్పందాన్ని ప్రకటించడం వివాదాస్పదమైంది. ప్రధాని మోడీ ఆనాడు ఫ్రాన్స్ పర్యటనలో ప్రకటించిన ఒప్పందంలో అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఏరో స్పేస్ భాగస్వామ్యాన్ని అకస్మాత్తుగా ప్రవేశపెట్టారు. ఏరోనాటిక్స్‌లో రిలయన్స్ కంపెనీకి అప్పటికి ఎలాంటి అనుభవం లేదు. పైగా కంపెనీ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నది, ఇటువంటి ప్రాజెక్టుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కూడా లేదు. డసాల్ట్ కు, ఏవియేషన్ రంగంలో ఎలాంటి అనుభవం లేని రిలయన్స్ ఏరో స్పేస్‌కు మధ్య అకస్మాత్తుగా ఒప్పందం కుదరడం, పైగా భారత్‌లో పాలక వర్గంతో అనిల్ అంబానీకి వున్న సాన్నిహిత్యాన్ని దృష్టిలో పెట్టుకుంటే ఈ ఒప్పందం చుట్టూ అనేక ఆరోపణలు అలుముకున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కొన్ని బొగ్గు బ్లాకులను అభివృద్ధి చేసి, బొగ్గు తవ్వేందుకు ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీలకు లైసెన్సులు ఇచ్చింది. ఈ లైసెన్సుల జారీపై ఆరోపణలు రావడంతో సుప్రీంకోర్టు 2014లో వాటన్నింటినీ రద్దు చేసింది. అప్పుడే అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం, గనుల అభివృద్ధి, ఖనిజాన్ని వెలికితీయడానికి లైసెన్సులు జారీ చేసే అంశంపై 2015లో కొత్త చట్టం తెచ్చింది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఛత్తీస్‌గఢ్‌లోని పర్సా, కంటా బొగ్గు బ్లాకుల లైసెన్సులు కూడా రద్దయ్యాయి. కానీ, వాటిల్లో బొగ్గు తవ్వుకొనేందుకు నరేంద్రమోదీ ప్రభుత్వం అదానీ గ్రూప్‌నకు అనుమతి ఇచ్చింది. ఆర్ఆర్‌బీయూఎన్ఎల్‌కు 25 శాతం వాటా దక్కగా, ఏఈఎల్‌కు ఏకంగా 75 శాతం వాటా దక్కింది. ఇది పూర్తిగా చట్టవిరుద్ధం. వాటాలు తల్లక్రిందులు కావటంతో ఈ జాయింట్ వెంచర్‌పై రాజస్థాన్ ప్రభుత్వానికి దక్కాల్సిన యాజమాన్య హక్కులు అదానీ గ్రూప్ చేతుల్లోకి వెళ్లిపోయాయి. కోల్ ఇండియా నిబంధనల ప్రకారం దేశంలోని థర్మల్ విద్యుత్తు కేంద్రాల్లో క్యాలరిఫిక్ విలువ 2,200 కిలోక్యాలరీల కనిష్ట స్థాయివరకు ఉన్న బొగ్గును కూడా వినియోగించవచ్చు. కానీ, ఆర్ఆర్‌బీయూఎన్ఎల్, ఏఈఎల్ మధ్య కుదిరిన ఒప్పందంలో ఈ విలువను ఏకంగా 4 వేల కిలో క్యాలరీలు పెంచేశారు. అంటే పర్సా, కంటా గనుల్లో తవ్విన బొగ్గులో క్యాలరిఫిక్ విలువ 4 వేల కిలోక్యాలరీలకంటే ఎక్కువ ఉన్న నాణ్యమైన బొగ్గునే వినియోగించాలి. అంతకంటే తక్కువ ఉన్న బొగ్గును ఆర్ఆర్‌బీయూఎన్ఎల్ తన ప్లాంట్లలో వినియోగించకుండా తిరస్కరించవచ్చు. ఈ ఒప్పందం వెనుక అదానీ గ్రూప్‌నకు ఆయాచిత ప్రయోజనం కల్పించే దురుద్దేశమే. ఆర్ఆర్‌బీయూఎన్ఎల్ తిరస్కరించిన బొగ్గులో 25 శాతాన్ని ఏఈఎల్ ఉచితంగా తీసుకొని వేరే పవర్‌ప్లాంట్లకు విక్రయించుకోవచ్చని జాయింట్ వెంచర్ నిబంధనల్లో పొందుపర్చారు. ఈ రెండు బ్లాకుల్లో వెయ్యి మిలియన్ టన్నుల బొగ్గును వెలికితీయాలని ఈ కంపెనీల లక్ష్యం. అంటే మొత్తం బొగ్గులో 25 శాతం అంటే.. 250 మిలియన్ టన్నుల బొగ్గును అదానీ గ్రూప్ ఉచితంగా పొంది, తనకు ఇష్టం వచ్చిన కంపెనీలకు అమ్ముకోవచ్చు. దానివల్ల వచ్చే ఆదాయంలో పైసా కూడా ఆర్ఆర్‌బీయూఎన్ఎల్‌కు ఇవ్వాల్సిన పనిలేదు. అంటే అదానీ గ్రూప్ ఉచితంగా లభించే 25 శాతం బొగ్గుతోనే రూ.లక్ష కోట్లు సంపాదించుకొనే అవకాశం లభించింది. గతంలో గోదావరిఖని పర్యటనకు వచ్చిన సందర్భంగా సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం వేసే ప్రసక్తే లేదని ప్రకటించిన మోదీ నేడు వేలానికి సిద్ధమవుతున్నారు. బీజేపీ పెట్టిన అన్ని ప్రజా వ్యతిరేక బిల్లులకు తెలుగుదేశం, వైఎస్సార్‌సీపీ ప్రత్యక్ష మద్దతు తెలిపారు. అలాగే ప్రతిపక్షాల పై సీబీఐ, ఇడి దాడులు జరిగినప్పుడు, నాయకులపై చర్యలకు ఉపక్రమించినప్పుడు, బిజెపి నాయకులు లైంగికదాడులు చేసినప్పుడు, సామజిక సమగ్రత లేకుండా ఒక వర్గంపై దాడులు చేసినప్పుడు తెలుగుదేశం, జనసేన, వైఎసార్సీపీ పరోక్ష మద్దతు తెలపడం సిగ్గుచేటు. రాబోయే ఎన్నికల్లో విజ్ఞత కలిగిన ప్రజలు అవకాశవాద మతతత్వ పార్టీలకు బుద్ధి చెబుతారని ఆశిద్దాం. వచ్చే అన్ని రాష్ట్రాల శాసనసభ 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండ కట్టడానికి ఇప్పటి నుండి ప్రజలంతా ఏకం కావాలి.

**డా యం. సురేష్ బాబు**

# అనువాద సమస్యలపై ఆర్వియార్

ఆర్వియార్ (రాళ్ళబండి వెంకటేశ్వరరావు) 1981–1991 సంవత్సరాల మధ్య కాలంలో మాస్కోలో రాదుగ ప్రచురణాలయంలో అనువాదకుడిగా, తర్వాత పూర్తి కాలం అనువాదకుడిగా పనిచేశారు. ఈ అనుభవాల ఆధారంగా 'అనువాదాలు (ఆవిష్కరణలు – అవస్థలు)' అనే పుస్తకాన్ని తీసుకువచ్చారు. ఇది వీరి 150వ పుస్తకం. ఇందులో భాష – లిపి పుట్టుకలు, రకరకాల భాషలు – సాహిత్యాలు, విదేశీ – స్వదేశీ భాషల సాహిత్యం తెలుగులోకి వచ్చిన తీరును వివరించారు. ఇంకా అనువాద సిద్ధాంతాలను, సూత్రీకరణలు చర్చించారు. కొన్ని ప్రసిద్ధ రచనలు అనువాదాలా? అనుసృజనాలా? అన్నది పరిశీలించారు. అనువాదాల్లో అపశృతులు, అనువాదంలో అవస్థలు, అనువాదాల రమ్యత, అనువాదాల ఆవశ్యకత గురించి విపులంగా చర్చించారు. తెలుగులో అనువాదాలపై అరడజన్ పుస్తకాలు వచ్చినప్పటికీ, ఈ పుస్తకం ఇచ్చే సమాచారం, దీని గొప్పదనమే వేరు. పుస్తకంలో ఉన్న విశేషాల ఆధారంగానే ఈ వ్యాసం కూర్చటం జరిగింది. అనువాదాలు ఒక సంస్కృతిని, ఒక జాతి ఆలోచన సరళిని విశ్వవ్యాప్తంగా ప్రసరింప చేయడానికి ఎంతగానో దోహదపడతాయి. అసలు అనువాద సాహిత్యం వల్లనే మూలకృతి, అనువాద నిపుణులు సాహిత్య చరిత్రలో శాశ్వత స్థానం సంపాదించుకోగలిగారు. సాహిత్య కృతులనే కాదు. మత ధర్మశాస్త్రాలు, నీతి బోధలు, శాస్త్ర గ్రంథాలు – ఒకటనే ఏమిటి, అన్ని శాఖల జ్ఞాన క్షేత్రాల సంపద అనువాదాల రూపంలో సుదూర తీరాలకు చేరుకున్నది. అక్కడి సంస్కృతిని సుసంపన్నం చేసింది. అనువాదాల ప్రాముఖ్యం ఎంతటిదంటే, కొన్ని సందర్భాల్లో మూల గ్రంథం అలభ్యంగా నష్టపోయినప్పుడు, అనువాద ప్రతి నుంచి దాన్ని రూపొందించడం జరిగింది. ఉదాహరణకు మన దేశంలో బౌద్ధ గ్రంథాలు నాశనం కాగా టిబెట్, చైనాలో వాటి అనువాదాలు చూసి మరల రూపొందించుకున్నారు. అనువాదాల్లో ఆవిష్కరణలు, ఆధిపత్యాలు లాంటి అంశాలకు ఉన్న కారణాలు చారిత్రకమైనవి. ఆ ఫలానా చారిత్రిక నేపథ్యంలో సంభవించిన పరిణామాలు ఏమిటో గుర్తించాలి. అప్పుడే ఆయా అనువాదాల గురించి తులనాత్మక విశ్లేషణ చేయడానికి వీలు పడుతుంది. ఈ కోణంలోంచి చూస్తే 'అనువాదం' అనే మాటకు ఈనాడు ఉన్న అర్థం రావడమే చారిత్రిక పరిణామం. అందుకనే నన్నయ్య తిక్కనాదుల కృతుల్ని ఈనాటి అర్థంలో అనువాదం అనలేం అని చెబుతారు ఆర్వియార్. మూలవిధే యానువాదం, పదానువాదం, భావానువాదం, స్వేచ్ఛాను వాదం అన్న మాటలు పుట్టుకు రావడానికి ఇదే హేతువు. ఇంగ్లీషు నుంచి అనువాదం చేసుకునేటప్పుడు వాక్య నిర్మాణాల పట్ల జాగ్రత్త వహించాలంటారు ఆర్వియార్. ఇంగ్లీషు నుంచి అదే తీరు వాక్య నిర్మాణాన్ని తెలుగులోకి దించితే భాష చెడుతుంది. అనుబంధమూ చెడుతుంది. ఇదే కాకుండా పదాల అర్థాలకి సంబంధించి, నుడికారానికి సంబంధించి, జాతీయాలకు సంబంధించి, లక్ష్యార్థ ప్రయోగాలకి సంబంధించి అనేక రకాల ఇబ్బందులు ఉంటూ ఉంటాయి. ఇలాంటి సందర్భాల్లో నిఘంటువుల మీదనే ఆధారపడటం కంటే అనౌచిత్యం మరొకటి ఉండదు. ఎందుకంటే నిఘంటువులు అంత దోహదపడే సాధనాలు కావు. వాటిని వాడటంలో ఎంతో మెలకువ ఉండాలి. అవి నూటికి 99 శాతం సరిగ్గా నప్పే పదాన్ని అర్థస్ఫోరకంగా అందించవు.



నిఘంటువులో పదానికి పదం సూటిగా లుప్తం కావడం ఒక ఎత్తు అయితే, అనేకార్థక పదాలలో దేన్నీ ఎలా ఎంపిక చేసుకోవాలో అయోమయంలో పడిపోవడం మరో ఎత్తు. జాతీయాలు, ప్రత్యేకార్థ ద్యోతక పదాలు కూడా అనువాదంలో అవస్థలు తెచ్చి పెడుతుంటాయి. గోర్కీ 'అమ్మ' నవల మూలంలో పోవేల్ పాత్రని పాష అని కూడా పిలుస్తారు. ఇలాంటి ఇబ్బందులు ఎందుకని ఒక్కలాగే నవల అంతా ఆ పేరు ఉండేటట్టు చూశారట ఆర్వియార్. రష్యన్ సంపాదకులు తెలుగు పాఠకుల సౌకర్యార్థం తమ సంప్రదాయాన్ని పక్కన పెట్టేందుకు ఒప్పుకోవడం సుకృతం. ఇలా పేర్ల తకరారే కాకుండా వర్ణక్రమ వ్యత్యాసం వల్ల ఉచ్చారణ భిన్నంగా ఉండడం కనిపిస్తుంది. ప్రఖ్యాత రచయిత 'టాల్‌స్టాయ్'ను రష్యన్‌లో 'తోల్‌స్తోయ్' అని అంటారు. 'డాస్టవిస్కీ' కాదు, 'దాస్తయేవస్కీ' అంటారు. ఇప్పుడు వీటిని యథాతథంగా రాయడం కంటే రూఢిలో ఉన్న పదాలని వాడటం వల్ల అనవసర గందరగోళం తప్పుతుంది. రష్యన్‌లో ఉన్న వర్ణ క్రమానికి తెలుగులో సూటిగా వ్యవహరించే వీలు లేకపోవడం కూడా ఒక కారణం. ప్రఖ్యాత కథారచయిత 'చెహోవ్' – 'చెఖోవ్' అని రెండు వర్ణక్రమాలలోనూ కనిపించడం ఈ కారణం వల్లనే. రష్యన్ అక్షరానికి 'ఖ', 'హ' రెండు ధ్వనులూ ఉంటాయి. అలా అని నిర్దిష్టంగా ఫలానాదే అని లేదు. ఇక బంధుత్వ సంబంధాలు, కుటుంబ సంబంధాలు ఆయా సమాజాలను బట్టి విశిష్టంగా ఉంటూ ఉంటాయి. ఈ సంబంధాల్ని సూచించే పదాలు ఆ భాషల సాంఘిక నేపథ్యాన్ని తెలియజేస్తాయి. అలాగే మర్యాద మన్ననలు సూచించే తీరు భిన్న భాషలకి భిన్నంగా ఉంటూ ఉంటుంది. సంబోధనలో అంతరం ఉంటూ ఉంటుంది. వేష భాషలు ఇంత భిన్నంగా ఉంటే వాతావరణ పరిస్థితులు తక్కువ తినలేదన్నట్టు ముందుకు వస్తాయి. ఇక సాంఘిక జీవిత నేపథ్యం తెచ్చిపెట్టే చిక్కులు ఉన్నాయి ఉదాహరణకి తుర్గెనెవ 'ద్వోరాన్‌స్కాయె గ్నెజ్దా' నవల ఇంగ్లీషు అనువాదంలో 'A Nest of the Gentry' అని ఉంది. 'ద్వోరాన్‌స్కాయె'కి %స్త్రవత్‌తీఎ% ఇంగ్లీషులో సమానార్థక పదం. రష్యన్–తెలుగు నిఘంటువులో 'కులీన వర్గం' అనే అర్థం దీనికి తగ్గట్టుగా ఇచ్చారు. అలాగని గ్రంథనామంగా 'కులీనుల గూడు' అని పెడితే బాగుంటుందా? బాగా ఆలోచించి తెలుగులో ఈ నవలకి 'గొప్ప వారి గూడు' అని పేరు పెట్టారు ఆర్వియార్. భారత దేశంలో లక్ష్మీ కటాక్షం అందరూ కోరుకుంటారు. కానీ పాశ్చాత్య సంప్రదాయంలో బంగారాన్ని '%ఱష్టవ్‌వశ్రీశ్రీశీష ఱవజఱశ్రీ%' అని వాళ్ళు ఆధ్యాత్మిక దృష్టితో తూష్ణీభావంగా చూస్తారు. అతి కష్టంగా దీన్ని 'స్వర్ణపిశాచం' అని అనువాదం చేశారు ఆర్వియార్. మన దేశంలో కళ్ళకద్దుకునే బంగారం పిశాచం ఎలా అవుతుంది? భాషా సంప్రదాయాలు భిన్నంగా ఉన్నా సాంఘిక, నాగరిక, సాంస్కృతిక నేపథ్యం సరితూగుతూ ఉన్నచోట– అనువాదం అంత క్లిష్టంగా కనిపించకపోవచ్చునంటారు ఆర్వియార్. ఈ నేపథ్యంతో పాటు భాషా సంప్రదాయాలు భిన్నంగా ఉన్నచోట అనువాదంలో అవస్థలు మరింతగా ఉంటాయి. అనువాదం బాగా లేకపోవడం అంటే ఏమిటి? అన్న ప్రశ్నకు మూలాన్ని సరిగ్గా అర్థం చేసుకోకపోవడమే అన్న జవాబిస్తారు ఆర్వియార్. భాష మీద పట్టు లేకపోవడం దీనికి ముఖ్య కారణంగా చెప్పుకోవచ్చు.

## చెరుకూరి నరసింహ జ్ఞాపకార్థకంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన చెరుకూరి రాజు



ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 2 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండలం పరిధిలో ని పోల్కంపల్లి గ్రామంలో తన తండ్రి గా రైన చెరుకూరి నరసింహ జ్ఞాపకార్థకంగా పోల్కంపల్లి గ్రామ ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఈ క్యాంపు నిర్వహించడం జరిగింది. ప్రతి పేదవాడికి సేవలందించాలని మెరుగైన వైద్య సేవ లు ద్వారా గుండెకు సంబంధించిన ఇతరత్ రా రోగులకు మందుల పంపిణీ చేయడం జరిగింది. చెరుకూరి రాజు ఆధ్వర్యంలో గుండె సంబంధిత వ్యాధులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ అండాలు గిరి, ఎంపీటీసీ మంగ రవీందర్, దేరంగుల నరసింహ, రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు 200 మందికి గుండె సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరం ఉ న్నవారికి బాడీ చెకప్ చేసి మెడిసిన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైద్యులు, గ్రామ పెద్దలు, భరత్, అనిల్, చిరు, లింగం, రాజు టీమ్, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లింగాల కరుణమ్మకు నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



వైరా అక్టోబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధి కష్టాల గ్రామంలో ఖమ్మం జిల్లా జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజు మాతృమూర్తి కరుణమ్మ 74 నిన్న అనారోగ్యంతో మృతి చెందినారు.ఆమె మరణ వార్త తెలిసి సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్,రైతు సంఘం నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి,రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు,కష్టాల గ్రామం చేరుకొని ఆమె పార్దేవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా తల్లాడలో నిరాహార దీక్షలు..




తల్లాడ, అక్టోబర్ 2 (ప్రజాపాలన న్యూస్):ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా సోమవారం తెలుగుదేశం పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్ లో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను కూచిపూడి వెంకటేశ్వరరావు ప్రారంభించి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నాయకుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రజలకు అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించిన చంద్రబాబును అరెస్టు చేయటం అప్రజాస్వామికమన్నారు. ఆంధ్రప్రదేశ్లో నియంత పాలన కొనసాగుతున్నదని, త్వరలోనే ప్రజలు వారికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ నిరాహార దీక్షలకు తల్లాడ మాజీ జడ్పిటిసి మూకర ప్రసాద్ దీక్షల్లో కూర్చొని వారికి పూలమాలవేసి తమ సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సరికొండ శ్రీనివాసరాజు, నున్నా రామారావు, కొమ్మినేని వెంకటయ్య, రాము, బిరెడ్డి మల్లా రెడ్డి, చల్లా నాగులు, బొడ్డు రామ్ లక్ష్మణ్, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోసూరు నరసింహారావును పరామర్శించిన మాజీ ఎంపీ పొంగులేటి..



తల్లాడ, అక్టోబర్ 2 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని నరసింహారావుపేట గ్రామానికి చెందిన కోసూరు నరసింహారావును ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను పొంగులేటి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆర్థికసాయం అందించారు. అధైర్యపడోద్దని, అండగా ఉంటానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు కొండూరు సుధాకర్, తల్లాడ మండల నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి రమేష్, బానోతూ నరసింహారావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకార భారీ బహిరంగ సభ




మేడిపల్లి, అక్టోబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి): హైదరాబాద్ ఉప్పల్ భగాయత్లోని గంగపుత్ర ఆత్మగౌరవ స్థలంలో జరిగిన గంగపుత్రుల ఒకే జాతి ఒకే సంఘం లక్ష్యంగా నవంబర్ 21న అంతర్జాతీయ మత్స్యకార దినోత్సవం సందర్భంగా నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభ ధ్యేయంగా ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల గంగపుత్ర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర, తవిడ బోయిన గిరిబాబు గంగ పుత్ర, పూస బాలకిషన్, కొప్పు పద్మ మాట్లాడుతూ రాష్ట్రంలో గంగపుత్ర సంఘాల ఎన్నో పేర్లతో రాజకీయ పార్టీలకు అనుబంధ సంఘాలుగా,తోక సంఘాలుగా ఏర్పాటు చేసుకొని కులాన్ని విచ్ఛిన్నం చేసి,సంఘాల పేరుతో విభజన చేసుకుని గంగపుత్రులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్న పార్టీలను ఎదిరించకుండా నాయకులకు తొత్తులుగా మారి జాతి నాశనానికి కారణం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అందువలన ఇటువంటి సంఘాలను పాతరేసి గ్రామ స్థాయిలో ఎన్నికలు పెట్టడం ద్వారా రాష్ట్ర,జిల్లా మండలాలకు అధ్యక్షులను ఎన్నుకుంటామని తద్వారా ఒకే సంఘం నిర్మాణం బలమైన గంగపుత్ర సంఘం చేసుకుంటామని తెలియజేశారు. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ కామారెడ్డి,సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట కరీంనగర్ నల్లగొండ జిల్లాల నుండి గంగపుత్ర నాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కైరంకొండ నర్సింగ్ గంగపుత్ర, స్టీరింగ్ కమిటీ చైర్మన్ పూస సత్యనారాయణ గంగపుత్ర, సలహాదారులు ఉట్నూర్ బాలయ్య గంగపుత్ర, పల్లికొండ నర్సయ్య గంగపుత్ర,వైస్ ప్రెసిడెంట్ లు పూస శ్రీనివాస్ గంగపుత్ర, మానుకొల సురేష్ గంగపుత్ర కోశాధికారి చింతకింది రవి గంగపుత్ర, గంగపుత్ర కాంగ్రెస్ నాయకులు, గంగ తెప్పోత్సవ కమిటీ చైర్మన్ మల్కు మహేందర్ గంగపుత్ర,ఎన్ఎఫ్డిబీ పంపరి జనార్ధన్ గంగపుత్ర, సింగారం రవీందర్ గంగపుత్ర,గోలివాడ ప్రసన్నకుమార్ గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు.

## అడవులు వన్యప్రాణులు సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### అటవీ క్షేత్రాధికారి అప్పలకొండ





ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 2 (ప్రజాపాలన,ప్రతినిధి) :అడవులు, వన్యప్రాణుల,సంరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని ఆసిఫాబాద్ అటవీ క్షేత్రాధికారి అప్పలకొండ అన్నారు.జాతీయ వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా జిల్లా అటవీ శాఖ కార్యాలయం నుండి విద్యార్థులతో కలిసి తీసిన ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అప్పలకొండ మాట్లాడుతూ వన్యప్రాణి వారోత్సవాలు ఈనెల 8వ తేదీ వరకు కొనసాగుతాయని ప్రతి రోజు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అడవుల సంరక్షణతో వాతావరణ సమతుల్యత సాధ్యమవుతుందని అన్నారు. కేవలం అటవీ అధికారుల తో మాత్రమే సంరక్షణ సాధ్యం కాదని దీనిలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. జిల్లాలో అటవీ ప్రాంతం సంరక్షించడంతో పాటు వన్య ప్రాణులను కూడా రక్షించాలని తెలిపారు. దీనికోసం ప్రజల సహాయ సహకారాలు అవసరమని,వన్యప్రాణుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు ఉన్నాయని ప్రజలకు వాటిపై అవగాహన కల్పించి శిక్షల విధానాన్ని తెలియజేయాలని అన్నారు. జిల్లా కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని పలు వీధుల గుండా ర్యాలీ నిర్వహించి జిల్లా కార్యాలయానికి చేరుకుంది. అనంతరం కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న వరుణ్ అనే విద్యార్థి అటవీ సంరక్షణపై చేసిన ప్రసంగానికి విద్యార్థిని సన్మానిస్తూ బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు యోగేష్, ప్రవీణ్ కుమార్, రేంజ్ పరిధిలోని సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు పాల్గొన్నారు.

## వాడవాడలా దళితబంధు సంబరాలు..

### ఎమ్మెల్యే సండ్రాకు అపూర్వ స్వాగతం..



తల్లాడ, అక్టోబర్ 2 (ప్రజాపాలన న్యూస్): సత్తుపల్లి నియోజకవర్గం దళిత బంధు ఇస్తామని మంత్రి కేటీఆర్ ప్రకటించడంతో తల్లాడ మండలంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం, బిల్లుపాడు, రంగం బంజార తదితర గ్రామాల్లో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు పూలతో ఘన స్వాగతం పలికారు. అన్నారుగూడెంలో సిసి రోడ్లు, సైన్స్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు. ప్రజలనుండి ఆయనకి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దుగ్గిదేవర వెంకటలాల్, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, గ్రామ నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో పూర్వ గవర్నర్ల కు సత్కారం




మంచిర్యాల : సేవకు మారుపేరుగా నిలుస్తున్న వాసవి క్లబ్స్ కు జిల్లా గవర్నర్లు గా ఇది వరకు పనిచేసి పలు రకాల సేవలను అందించినందుకు గాను సోమవారం పూర్వ గవర్నర్లను ఘనంగా సత్కరించారు.అంతర్జాతీయ వాసవీ క్లబ్ వ్యవస్థాపక దినోత్సవం ను పురస్కరించుకుని వి 107 ఎ జిల్లాలో ఇది వరకు గవర్నర్లు గా విధులు నిర్వహించిన కటుకం హరీష్ బాబు, సిరిపురం రాజేశ్, ముక్తా శ్రీనివాస్ తో పాటు ప్రస్తుత జిల్లా గవర్నర్ కొండా చంద్రశేఖర్ లను మంచిర్యాల వాసవి క్లబ్, వాసవి యూత్ క్లబ్, వాసవి కపుల్స్ క్లబ్, వాసవి వనితా క్లబ్, వాసవి విజయం టీచర్ క్లబ్ సభ్యులు వేర్వేరుగా ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పూర్వ గవర్నర్లు మాట్లాడుతూ, వాసవి క్లబ్ స్థాయి నుండి అంతర్జాతీయ క్లబ్ స్థాయిలో విశిష్ట సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వాసవి క్లబ్ లు తమ క్లబ్ స్థాయిలో సంవత్సరం పాటు రక రకాల సేవా కార్యక్రమాలను నిరుపేద ప్రజలకు అందజేస్తూ సమాజంలో ఒక ప్రత్యేకమైన స్వచ్ఛంద సంస్థగా గుర్తింపు పొందాయని అన్నారు. ఈ కార్యక్రమాలలో వాసవి క్లబ్ అధ్యక్షుడు నలుమాసు ప్రవీణ్, కార్యదర్శి యెర్రం వెంకటేష్, యూత్ క్లబ్ అధ్యక్షుడు తాటిపెల్లి సాయి వర్ధన్, కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు అయిత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ ఆసిఫాబాద్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక




ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 2 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఆసిఫాబాద్జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) మూడవ మహాసభ ఆదివారం నిర్వహించారు. ఈ మహాసభలకు రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ హాజరై సభను ప్రారంభించి ఆసిఫాబాద్ డివైఎఫ్ఐ జిల్లా నూతన కమిటీని 23 మందితో ఎన్నుకున్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడిగా గేడం టీకానంద్,జిల్లా ఉపాధ్యక్షుడిగా చాపిడి పురుషోత్తం, వడ్లూరి శ్రీకాంత్, శ్రావణి, జిల్లా కోశాధికారిగా దుర్గం రాజ్ కుమార్, జిల్లా కార్యదర్శిగా గోడిశెల కార్తీక్, సహాయ కార్యదర్శులు సతీష్, రాజేశ్వర్, నిఖిల్, పవన్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు శివ, కృష్ణ కుమార్, శ్యామ్, సవిత, లక్ష్మి, సాయిరాం, వంశీ, పవన్, కార్తీక్, వినోద్, శ్యామ్ రావు, బుద్ధాజి, లను డివైఎఫ్ఐ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలి

### జెడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు




అసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 2 (ప్రజాపాలన,ప్రతినిధి) : పంచాయతీ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారం పై అధికారులు దృష్టి సారించాలని జెడ్పిటిసి అరిగేల నాగేశ్వర్ రావు అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి సురేందర్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు ఎంపీపీ మల్లికార్జున్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఆసిఫాబాద్ ఎంతో అభివృద్ధి చెందిందని, జిల్లా ఆవిర్భావం తర్వాత స్థానికేతరులైన రాజస్థాని, గుజరాత్, మహారాష్ట్రకు చెందిన వారు ఎక్కువగా వ్యాపారాలు చేస్తున్నారని, స్థానికులకు ఇది కొంత ఇబ్బందికరంగా మారినప్పటికీ అభివృద్ధికి అడ్డం పడుతుందన్నారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీ చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని, ప్రస్తుతం 25 కోట్ల నిధులు మంజూరయ్యాయని అన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా, జ్వరాలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కేంద్రంలో పలు రహదారుల పనులు మూతి కావడానికి గ్రామస్తుల సహకారాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ అహ్మద్ ఉమర్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణ, సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి..

### నంబూరి మధు, డాక్టర్ కాపామురళీకృష్ణ..



వైరా, అక్టోబర్ 2 (ప్రజాపాలన న్యూస్):భారతదేశం స్వాతంత్రం కోసం పోరాడిన మహానుభావుడు మహాత్మా గాంధీ, మనందరం ఎంతో ప్రేమగా పిలుచుకునే బాబూజీ యొక్క 154వ జయంతి కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో జరుపుకోవడం ఆనందదాయకమని లయన్స్ క్లబ్ వి డి జి నంబూరు మధు, గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ అన్నారు. స్థానిక గాంధీ చౌక్ నందు కల గాంధీ గారి యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను దేశం కోసం ఆయన అవలంబించిన శాంతి, ప్రేమ లను వారు కొనియాడినారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు చింతోజు నాగేశ్వరరావు,, మాదినేని సునీత, ఏపూరి రాజారావు, గద్వాల్ రవీందర్,. సుభాని గొల్లమందల బాబు, శ్రీకాంత్ పాల్గొనినారు.

## జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలు

### బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 2 (ప్రజాపాలన,ప్రతినిధి) : జాతిపిత మహాత్మా గాంధీ 154 వ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. సోమవారం బీసీ యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు జిల్లా అధ్యక్షుడు రమేష్ హాజరై నాయకులతో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ జయంతిని ఐక్యరాజ్యసమితి ప్రకటన తర్వాత ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ అహింస దినంగా జరుపుకుంటున్నామని అన్నారు. బ్రిటిష్ వారిపై పోరాటం చేసి దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన గొప్ప యోధుడు గాంధీజీ అని కొరియాడారు. నేటి యువతరం గాంధీజీ జీవన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్, మండల అధ్యక్షుడు సిరికొండ సాయి కృష్ణ, మల్లేష్, తరుణ్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ స్థాయి సమావేశం

## ముఖ్యఅతిథిగా సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క హాజరు



బోనకల్, అక్టోబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి:మండల పరిధిలోని కలకోట గ్రామంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం 3 వ బూత్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలు మహాలక్ష్మి మహిళలకు ప్రతి నెల 2,500 మంజూరు, 500రూ లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,రైతు భరోసా కింద ప్రతి ఏటా రైతులకు, కౌలు రైతులకు ఏకరానికి 15,000రూ'' వ్యవసాయ కూలీలకు 12,000రూ'' వరి పంటకు 500రూ బోనస్ ,గృహ జ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం%ు% 5 లక్షల రూపాయలు, ఉ ద్యమకారులకు 2500 గజాల ఇళ్ల స్థలం మంజూరు, యువ వికాసం కింద విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు, నెలవారి పింఛన్ 4000 రూపాయలు, 10 లక్షలు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా ,రైతులకు రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగులకు ప్రతినెల 4 నిరుద్యోగ భృతి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేసే పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల్లోకి తీసుకువెళ్లి ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని బూత్ ఇంచార్జ్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, డీసీసీ కార్యదర్శి బంధం నాగేశ్వరరావు,జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు,గ్రామ సర్పంచి యంగళ దయామణి, రావల్లి సర్పంచ్ మందాడపు తిరుమలరావు ,జానకిపురం సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి,ఉపాధ్యక్షుడు ఉమ్మినెని రమేశ్, ప్రధాన కార్యదర్శి యామాల రవి కుమార్,మండల అధ్యక్షులు మారువల్లి ప్రేమ్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు కందుల పాపారావు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, తదితరుల పాల్గొన్నారు.

## దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తాం



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 2 (ప్రజాపాలన,ప్రతినిధి) : దళితుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాటాలు చేస్తామని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ అన్నారు. సోమవారం కేవీపీఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఖిరిడి గ్రామంలో జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దినకర్ మాట్లాడుతూ దళిత జాతి సంక్షేమం కోసం పాలకులు కృషి చేయాలని, కెసిఆర్ అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల కాలంలో దళితుల కోసం అనేక వాగ్దానాలు చేసి విస్మరించారని, దళితుల కోసం ఇచ్చిన ప్రతి హామీ పేపర్ ప్రకటనకే పరిమితమైందని విమర్శించారు. దళితుల ఓట్లను రాజకీయ ఎదుగుదలకు వాడుకుని దళితులను వంచించడం సిగ్గుచేటు అన్నారు. ప్రజల సమస్యలు పట్టని ప్రభుత్వ పాలకులకు అభివృద్ధి హామీ ఇచ్చేవరకు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. దళితులందరికీ దళిత బంధు ఇచ్చి దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. 8 రోజులపాటు జరిగే ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్, లింగయ్య, పెంటు, శ్రీకాంత్, విశాల్, తదితరులు పాల్గొన్నారు.

### బీసీ మహిళలకు సబ్ కోట ప్రకటించాలని సత్యాగ్రహ దీక్ష



మంచిర్యాల టౌన్, అక్టోబర్ 02, ప్రజాపాలన: బీసీ మహిళలకు సబ్ కోట ప్రకటించాలని బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్షను పట్టణంలోని ఎ సి సి లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ జనాభాలో 60 శాతం బీసీలు ఉంటే అందులో 30 శాతం బీసీ మహిళలే కేంద్రంలోని బిజెపి మహిళలకు 33 శాతం చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించమని గొప్పగా చెప్పుకుంటున్న బీసీ మహిళల జన గణన చేపట్టక ముందే హడావిడిగా ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు పెట్టి చట్ట సభల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నామని అంటే ఎలా అని ప్రశ్నించారు. వెంటనే బీసీ ఎస్ సి ఎస్ టి మహిళల వాటా ప్రకటించి బిల్లు పాస్ చేయాలి అంతేతప్ప రాబోయే సార్వత్రిక ఎన్నికల దృష్టిలో పెట్టుకొని వివిధ విధానాలు చేయకా ముందే కేవలం మూడోసారి అధికారంలోకి రావడానికి మహిళల లోకాన్ని మభ్య పెట్టడంలో భాగం మాత్రమే బిల్లు పెట్టండి సరికాదు అని అన్నారు. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ బిల్లులో మార్పులు చేయాలని బీసీ సంఘాల ఐక్యవేదిక గా డిమాండ్ చేశారు. లేని యెడల పలు ఆందోళనలు చేస్తాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ బీసీ సంఘం సీనియర్ నాయకులు గజ్జెల్లి వెంకటయ్య బోడెంకి మహేష్ రాస మల్ల కుమార్ శ్రీపతి రాములు ఆరేందల రాజేశం జంబోజు శ్రీనివాస్ అంకం సతీష్ గన్నవరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

మంచిర్యాల టౌన్, అక్టోబర్ 02, ప్రజాపాలన: మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె సోమవారం ఎం ఈ ఓ కార్యాలయం ముందు నిర్వహించారు. సమ్మె లో భాగంగా గాంధీజీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మిక సంఘం సి ఐ టి యు జిల్లా అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కరించి పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీల పెంచాలని కొత్త మెనూ కి బడ్జెట్ పెంచి రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం, ప్రతి కార్మికురాలికి హెల్త్ కార్డులు పిఎఫ్, ఈ.ఎస్.ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, నస్పూర్, హాజీపూర్,మండలాల మధ్యాహ్నం భోజన కార్మికులు పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ సేవలు మరువలేనివి..

**డిసిసిబి డైరెక్టర్ మల్లిబాబు యాదవ్**



తల్లాడ(కామేపల్లి), అక్టోబర్ 2 (ప్రజాపాలన న్యూస్): దాదాపు 200 సంవత్సరాల పాటు భారతదేశాన్ని పరిపాలించి, మన దేశ సంపదను కొల్లగొట్టిన సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అహింసా యుత మార్గంలో వెళ్లగొట్టి దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టి న మహానుభావుడు మహాత్మా గాంధీజీ అని, ఎన్నో దేశాలకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిపోయారని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కొనియాడారు. ఈరోజు పండితాపురంలోమహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ సూర్య చంద్రులు ఉన్నంతవరకు భారతదేశానికి మహాత్మా గాంధీ జాతిపితగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, మత్స్య శాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, మొగిలి ముత్తిలింగం, బానోత్ వీర నాగులు , బాధావత్ నాగరాజు, భూక్య బీరన్న పాల్గొన్నారు.

## మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

**టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు రహమాన్**




ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 2 (ప్రజాపాలన,ప్రతినిధి) : దేశంలో మీడియా వ్యవస్థకి రక్షణ లేకుండా పోతుందని, కేంద్ర ప్రభుత్వం దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలని (టీయుడబ్ల్యూజే – ఐజేయూ) సంఘం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ డిమాండ్ చేశారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ఎదుట ఐజేయు పిలుపుమేరకు టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ రోజురోజుకు జర్నలిస్టులపై ఆంక్షలు దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియాకు స్వేచ్ఛ లేకుండా పోతుందని మండిపడ్డారు. దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేసి వెంటనే మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అక్రిడేటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాసులు యధావిధిగా పునరుద్ధించాలని డిమాండ్ చేశారు. జాతీయ కమిటీ పిలుపుమేరకు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ కౌన్సిల్ సభ్యుడు వేణుగోపాల్, జిల్లా కోశాధికారి అడప సతీష్,అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, జిల్లా సహాయ కార్యదర్శి దేవనూరి రమేష్ , టీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు బిక్కాజి, జిల్లా నాయకులు, జర్నలిస్టులు సురేష్ చారి, శ్రీధర్,, రాధాకృష్ణ చారి, మిలిన్ కుమార్,సోజర్, రాందాస్, రఫీక్, కుమార్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జాతిపిత జన్మదిన వేడుకలు



ఎర్రుపాలెంఅక్టోబర్2ప్రజాపాలన ప్రతినిధి నేడుమహాత్ముని యొక్క154వజయంతిసందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోగాంధీచిత్రపటానికి పూలమాలలువేసిఘనంగా నివాళులర్పించి జోహార్లుతెలిపారు అనంతరం మండల కేంద్రమైన అంబేద్కర్ సెంటర్ నందు తెలుగుదేశం జాతీయ పార్టీఅధ్యక్షులుమాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి నారా లోకేష్ నేడు చేపట్టిన సత్యమేవ జయతి దీక్షకు సంఘీభావంగా ఇరు రాష్ట్రాల టిడిపి అధ్యక్షులు కింజరపు అచ్చం నాయుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజు పిలుపుమేరకుఎర్రుపాలెంతెలుగుదేశం మండల అధ్యక్షులు దోమందులో సామ్యూల్ ఆధ్వర్యంలో సత్యమేవ జయతి నిరాహార దీక్ష చేపట్టారు ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఆధారాలు లేని అక్రమ అరెస్టులను ఎవరు సహించరని అవినీతి అక్రమనిందారోపణలు మోపిపైశాచికఆనందంపొందుతున్నారని మండిపడ్డారు ఈ కార్యక్రమంలోకార్యదర్శిగురజాలసత్యనారాయణ ఉపాధ్యక్షులు దేవరకొండ మోహన్ రావు జిల్లా కమిటీ సభ్యులు గూడూరువెంకటేశ్వర్ రెడ్డి అయ్యావారిగూడెం సర్పంచ్ గోసు రామారావు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వరికూటిరవివెంకటాపురంగ్రామఅధ్యక్షులు బొగ్గుల సత్యనారాయణ రెడ్డి మైనార్టీ టౌన్ అధ్యక్షులు ఎస్కే లాల్ రైతు విభాగం అధ్యక్షులు శీ లం నాగిరెడ్డి నన్నపనేని రామారావుగోపవరం గ్రామ అధ్యక్షులు జవాది భాస్కరరావు సీనియర్ మహిళ నాయకురాలువాసిరెడ్డి శివకుమారి మాజీ ఎంపీటీసీ దోమందుల ఎలిజిబెత్ రాణి తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ చూపిన మార్గం ఆచరణీయం

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 2 (ప్రజాపాలన,ప్రతినిధి) : భారత స్వాతంత్ర ఉద్యమంలో జాతిపిత మహాత్మా గాంధీ చూపిన మార్గం ఆచరణీయమని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు, కాగజ్ నగర్ ఆర్ డి ఓ రాజేశ్వర్ తో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశం స్వాతంత్ర ఉద్యమంలో అహింస, సత్యం ఆయుధాలతో పోరాడి దేశానికి స్వాతంత్రం రావడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. స్వచ్ఛతపై తాను స్వయంగా ఆచరించి ప్రపంచానికి చాటారని, గాంధీ ఆచరించిన మార్గాలతో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



మధిర రూరల్ అక్టోబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని.ఘనంగా. నిర్వహించడం జరిగినది. మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంశెట్టి కిషోర్లిలిమిర్యాల వెంకటరమణ గుప్తాలి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి. ఘనంగా నివాళులర్పించడం అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీ సత్యం, అహింస, మార్గాన్ని ఎంచుకొని తెల్ల దొరల నుండి బ్రిటిష్ పాలన నుండి మన భారతదేశాన్ని విముక్తి గావించి, మన దేశానికి స్వాతంత్రాన్ని సాధించి పెట్టిన మహాత్ముడు.క్విట్ ఇండియా ఉద్యమాన్ని నడిపి భారతదేశాన్ని ఏకతాటిపైకి తెచ్చిన మహానేత గాంధీ అహింసా వాదిగా పేరుగాంచి ప్రపంచ దేశాల ఐక్యరాజ్యసమితిలో ఎంతో పేరుగాంచిన మహా నాయకుడు లిమహాత్మా గాంధీలి. ఇప్పటివరకు ప్రపంచ దేశాల ఐక్యరాజ్యసమితిలో మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమమును అధికారికంగా నడుపుతున్న ఆ ఘనత మహాత్మా గాంధీ దక్కింది అనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో దారా బాలరాజు, దుంప వెంకటేశ్వర రెడ్డి, బాణావత్ వెంకటరమణ నాయక్, నిడమనూరు వంశీకృష్ణ, సంపసాల రామకృష్ణ, బొల్లెద్దు రాజేంద్ర, మాగం ప్రసాద్, , ఎర్రగుంట రమేష్, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు

## విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలు



మధిర అక్టోబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో జాతిపిత మహాత్మా గాంధీ 154 జయంతి వేడుకలు విద్యుత్ శాఖ మధిర సబ్ డివిజన్ కార్యాలయం నందు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శ్రీమతి ఎం. అనురాధ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో ఘనంగా నిర్వహించుకుని ఆ మహాత్ముని స్ఫూర్తితో అడుగుజాడల్లో అందరం నడవాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ రెవెన్యూ కార్యాలయ జే ఏ ఓ రాజేశ్వరి, సబ్ డివిజన్ సబ్ ఇంజనీర్ లావణ్య, శ్రీధర్, కృష్ణకుమారి, రవి విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ నందు ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



మధిర అక్టోబర్ రెండు ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మున్సిపాలిటీ కార్యాలయం నందు మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక అనంతరం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ శానిటేషన్ సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి శాలువాలతో సత్కరించడం జరిగినది. అనంతరం జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించి తెలుగు తల్లి విగ్రహం వద్ద మానవహారం నిర్వహించడం జరిగినది అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో మనం అందరం ఆయన స్ఫూర్తితో నడవాలని ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఆరోగ్యం కాపాడుకుంటూ మహాత్మా గాంధీ జయంతి ముందు మున్సిపాలిటీ తరఫున ప్రతి ఒక్కరు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం శుభదినంగా తెలుపుతూ మహాత్మాని గాంధీ స్ఫూర్తి ముందుకు వెళ్దామని. ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, వార్డు కౌన్సిలర్లు కట్ట గాంధీ , వంకాయలపాటి నాగేశ్వరావు , కర్నాటి భారతి , ఎర్రగుంట లక్ష్మి, కపిలవాయి జగన్మోహన్ రావు ఎర్రగుంట రమేష్ , కర్నాటి సర్వయ్య , మున్సిపల్ మేనేజర్, వార్డ్ ఆఫీసర్లు,మెప్మా ఆర్పిలు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, అక్టోబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్ డివిజన్ గాంధీనగర్ చౌరస్తాలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి రఫీక్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిపై జీవితాంతం పోరాడిన వ్యక్తి మహాత్మా గాంధీజీ అని కొనియాడారు. అహింస, నిజాయితీ, స్వచ్ఛమైన పద్ధతుల ద్వారా నవ సమాజాన్ని నిర్మించడమే ఆయన లక్ష్యం, ముఖ్యంగా నేటి యువత గాంధీ మార్గంలో నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ చారి,టిపిసిసి సభ్యులు వినోద్ ముదిరాజ్, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాలేరు జే నవిన్, టిపిసిసి మైనార్టీస్ జనరల్ సెక్రెటరీ సంజయ్ జైన్, మహమ్మద్ రజాక్, మురళీకృష్ణ ముదిరాజ్, శ్యాం కుమార్, మల్లేష్ కురుమ, అమీర్, కార్తీక్ రెడ్డి, రాజ్ కుమార్ గౌడ్, సన్నీ గౌడ్, పవన్, గాంధీనగర్ ఆటో స్టాండ్ సభ్యులు, జనప్రియ నివాసం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ ఆధ్వర్యంలో జాతిపితకు ఘనమైన నివాళి



మధిర అక్టోబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు స్థానిక మున్సిపాలిటీ లోని భరత్ స్కూల్ నందు నిర్వహించారు. ఖమ్మం జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ట్రస్మా అధ్యక్షులు శ్రీ రామ్ చందర్ మహాత్మా గాంధీ ఫోటోకు పూలమాలవేసి ప్రారంభించారు సందర్భంగా. ఆయన మాట్లాడుతూజాతి కి మహాత్మా గాంధీ సేవలను స్ఫూర్తి అడుగుజాడల్లో మనమందరం నడవాలని వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇస్మాయిల్ ట్రేజరర్ శ్రీ భాస్కర్ ,భరత్ విద్యాసంస్థలు అధినేత శ్రీ శీలం వెంకటరెడ్డి,శ్రీ నిధి స్కూల్ కరస్పాండంట్ శ్రీ బి అంజన్ బాబు శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీ బి సూర్య నారాయణ, కరస్పాండెట్లు జిల్లా కృష్ణారావు సత్యనారాయణ,వెంకటనారాయణ పాల్గొన్నారు

## లింగాల కరుణమ్మ మృతికి జిల్లా కలెక్టర్ గౌతం సంతాపం



మధిర అక్టోబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి నియోజకవర్గ పరిధిలో వైరా మండలం కస్నాలగ్రామం లోజడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ మాతృమూర్తి లింగాల కరుణమ్మ అకాల మృతికి జిల్లా కలెక్టర్ గౌతం సంతాపాన్ని ప్రకటించారు. సోమవారం కరుణమ్మ పార్థవదేహానికి కోస్టలలో ఆయన నివాళులర్పించారు.

## పీర్జాదిగూడలో ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు



మేడిపల్లి, అక్టోబర్ 2 (ప్రజాపాలన ప్రతినిధి): జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కమిషనర్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటాలను వేయురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నమ్య నాయక్, కార్పొరేటర్లు హరిశంకర్ రెడ్డి, సుభాష్ నాయక్, యుగంధర్ రెడ్డి, పోచయ్య, అనంత రెడ్డి, శాలిని, బచ్చ రాజు, కోఆప్షన్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి, జావిద్ ఖాన్, నాయకులు బండారు రవీందర్, కృష్ణ గౌడ్, రఘు వర్ధన్ రెడ్డి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలోమహాత్మా గాంధీ మాజీ ప్రధాని, లాల్ బాహాదూర్ శాస్త్రి, జయంతి వేడుకలు



మధిర అక్టోబర్ రెండు ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాటీ పరిధిలో మహాత్మా గాంధీ మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీ నాయకులు సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు అహింస మార్గంలో దేశ స్వతంత్రం కోసం బాటలు వేసి ఉప్పు సత్యాగ్రహం లాంటి ఉద్యమాలతో దేశ స్వతంత్రం కోసం పోరాడిన వ్యక్తి మహాత్మా గాంధీ భారత్ దేశ రెండో ప్రధాని గా జై జవాన్, జై కిసాన్, అంటు, దేశం కోసం పోరాటం చేసే సైనికులు, దేశానికి ఆహార ధాన్యాలను అందిస్తున్న రైతులకు ఈ దేశం మొత్తం అండగా నిలవాలని, ప్రధాని గా మంచి పరిపాలన అందించిన గొప్ప నేత, శాస్త్రి జి ఇంతటి గొప్ప వ్యక్తులు జయంతి వేడుకలు నిర్వహించారు పార్టీ కార్యాలయం కార్యకర్తలు మధ్య నిర్వహించడం అదే కాకుండా వారి స్ఫూర్తితో వారి అడుగుజాడల్లో నడుచుకుంటూ ముందుకెళ్తామని వారు తెపారుఈ కార్యక్రమం లో అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నూతక్కి నరసింహారావు,రామిశెట్టి నాగేశ్వరరావు, పాపట్ల రమేష్ , మర్శకట్ల స్వర్ణకర్ , కుంచం కృష్ణారావు , గరికపాటి పురుషోత్తం, అసెంబ్లీ సంఘటన కార్యదర్శి, రవిచంద్ జి పాల్గొన్నారు,

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 154వ గాంధీ జయంతి వేడుకలు



మధిర రూరల్ అక్టోబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా మహాత్మాని గాంధీ 154 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం గాంధీ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి, అమరవీరులకు జోహార్లు తెలిపి అనంతరం శ్రీ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నారా భువనేశ్వరి ,నారా లోకేష్ నేడు చేపట్టిన సత్యమేవ జయతే దీక్షకు సంఘీభావంగా ఇరు రాష్ట్రాల టిడిపి అధ్యక్షులు కింజారపు అచ్చం నాయుడు, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపుమేరకు మున్సిపాలిటీ లో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందర సత్యమేవ జయతే నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి మహాత్మ గాంధీ వారి అడుగుజాడల్లో వారి స్ఫూర్తితో మనమందరం ముందుకు వెళ్తూ రానున్న రోజుల్లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు న్యాయంతోనే బయటకు వస్తారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర చేకూరి శేఖర్ బాబు, మల్లాది హనుమంతరావు, మార్నీడు పుల్లారావు, మేడేపల్లి రాణి, యం.స్వాతి, చెరుకూరు కృష్ణారావు, కోనేరు రాణి, సీనియర్ తెలుగుదేశం నాయకులు మేడా వెంకటేశ్వరరావు, చెన్నం స్వామి పాల్గొన్నారు

## లడ్డూమహా ప్రసాదం కైవసం చేసుకున్న చేతాళ్ళ సందీప్ జ్యోతి



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం జాపాల గ్రామంలోని ఫ్రెండ్స్ యూత్ అధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రులు నిత్య పూజల తోటి ఆ గణనాథుని ఏడుపేలతో పిలువబడ్డ ఆ గణనాథుడి లడ్డు కైవసం చేసుకుని హౌరా అనిపించుకున్న సందీప్ జ్యోతి వేలంపాటలో మహా ప్రసాదాన్ని కైవసం చేసుకోవాలి అన్న తపనతో లడ్డు వేలంపాట జోరుగా సాగుతున్న ముందుకెళ్లి గణేష్ లడ్డూ వేలంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చేతాళ్ళ సంజీవ మనువారలు చేతాళ్ళ త్రిషిక 26.000/ రూ.దక్కించుకున్నారు. యూత్ సభ్యులు వినాయక లడ్డును కైవసం చేసుకున్న వారికి శాలువాతో సత్కరించి మహా ప్రసాదాన్ని అందించారు . వారికి వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని. కమిటీ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నిమర్జన యాత్రలో పాల్గొన్న నాయకులు చేతాళ్ళ సతీష్, నోముల క్రిష్ణ, సింగారం పాండు చేతాళ్ళ సందీప్, చేతళ్ళ బబుల్, నోముల జంగయ్య సింగారం నర్సింహ నోముల సాయి, చేతాల మధుసూదన, నోముల చిన్న, యూత్ సభ్యులు పాల్గొన్నరు.

## జాతిపిత జన్మదిన వేడుకలు




ఎర్రుపాలెం అక్టోబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి సత్యాగ్రహమే ఆయుదంగా అహింసమార్గంలో పోరాడి కోట్లాదిభారతీయులకు స్వాతంత్ర్యం సాధించి పెట్టిన జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలను కాంగ్రెస్పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మండల పరిధిలోనిమీనవోలు గ్రామంలో సర్పంచ్ వేమిరెడ్డి అనురాధ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి బండారు నరసరావుసమక్షంలోసోమవారం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలువేసినివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ మహనీయులు యొక్క త్యాగాలను దేశానికి చేసిన సేవలను భవిష్యత్తు తరాలకుతెలిసేవిధంగామహనీయుల జన్మదినవేడుకలు చేయటం ఆనందించదగ్గ విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు మండల సీనియర్ నాయకులు అనుమోలుకృష్ణారావుదేవరకొండరాజీవ్గాంధీమండలమైనార్టీసెల్అధ్యక్షులు షేక్ జానీ పాషా మాజీ సర్పంచ్ యన్నం లక్ష్మి విజయ గ్రామస్తులుపాల్గొన్నారు

## గాంధీజీకి ఘన నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, అక్టోబర్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయం వద్ద గల గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, డబ్ల్యూ డిఈ చందన, బీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గరిక సుధాకర్, వేముల సంతోష్ రెడ్డి, మస్కా సుధాకర్,స్వీట్ హౌస్ రాజు, అన్న వెంకటేష్, మల్లేష్, కార్యకర్తలు,మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



బోనకల్, అక్టోబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ హింస మార్గాన్ని కాకుండా అహింస మార్గం ద్వారా శాంతియుతంగా భారత దేశానికి స్వతంత్రాన్ని తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి గాంధీజీ అని, బ్రిటిష్ వారిని భారతదేశం నుండి తరిమికొట్టే ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన గాంధీజీ గొప్ప మహనీయుడని అతని అడుగుజాడల్లో నేటి యువత నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ, పార్లమెంటరీ రైతు అధ్యక్షుడు నందమూరి సత్యనారాయణ, మండల కమిటీ సభ్యులు తూము పురుషోత్తమరావు, ఎస్సీ సెల్ మండల సభ్యులు ఎస్ పోగు నాగేశ్వరరావు టిఎన్టియుసి మండల అధ్యక్షుడు మండిపూడి గోర్కే,రావినూతల గ్రామ శాఖ కార్యదర్శి వట్టి కొండ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



బోనకల్, అక్టోబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి : ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ సమీపంలో గల గాంధీ విగ్రహం వద్ద గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి మండల ఎంపీపీ కంకణాల సౌభాగ్యం ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చెడే వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, వ్యాపారవేత్తలు గుర్రం పూర్ణచంద్రరావు, కటకం శ్రీనివాసరావు రావినూతల ఎంపీటీసీ కందిమల్ల రాధ లు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహనీయుడు, అహింస మార్గం ద్వారా భారత దేశానికి స్వాతంత్రాన్ని తీసుకురావడం కోసం బ్రిటిష్ వారిని భారతదేశం నుండి తరిమికొట్టే భారతీయులకు స్వేచ్ఛ వాయువులు అందించడంలో ప్రధానపాత్ర పోషించిన గాంధీజీ గొప్ప మహనీయుడని అన్నారు. అనంతరం గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని శాంతి నిలయంలో దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు రంగా నాగేశ్వరరావు, తెల్లాకుల శ్రీనివాస్, రాయపూడి శ్రీను,మిరియాల రవి,చెడే జనార్దన్, వెచ్చా శ్రీను, చన్నా భాను,కలవల బాబు, పోపూరి శేషు తదితరులు పాల్గొన్నారు.

## బట్టి క్యాంపు కార్యాలయంలోజాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



మధిర అక్టోబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు బట్టి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించిన మల్లు భట్టి విక్రమార్క ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్రాలు అందించిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఆ మహనీయుడి సేవలను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హక్కుల సాధనకై శాంతియుత పోరాటమార్గాన్ని ప్రవచించి, ఆచరణలో చూపిన మహాత్మ గాంధీ చిరస్మరణీయులుప్రపంచానికి అహింస,సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన గాంధీ మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయం,అనుసరణీయం వారు తెలిపారుఈ కార్యక్రమం లిసురం శెట్టి కిషోర్లి లికోనధని కుమార్లి లిదారా బాలరాజులి లిదుంప వెంకటేశ్వర రెడ్డిలి లిషేక్ ఫయాజ్లి లిషేక్ జహంగీర్లి కాంగ్రెస్ నాయకులు లిపారుపల్లి విజయకుమార్, టివి రెడ్డి, రంగా అప్పారావు, బోల్లెద్దు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



## రిలీజ్ కి రెడీ అయిన "అదుర్స్"




యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ వి.వి. వినాయక్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్టైనర్ అదుర్స్ రీ రిలీజ్ కి రెడీ అయిపోయింది. జూనియర్ ఎన్టీఆర్ సినీ కెరీర్ లో 23 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నారు. నవంబర్ 18, 2023 న అదుర్స్ సినిమా వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో రీ రిలీజ్ కానుంది. అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై వల్లభనేని వంశీ, కొడాలి నాని నిర్మించిన ఈ చిత్రం లో నయనతార, షీలా లు లేడీ లీడ్ రోల్స్ లో నటించారు. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. 13 ఏళ్ల తర్వాత రీ రిలీజ్ కానున్న ఈ సినిమా ఆడియన్స్ నుండి ఎలాంటి రెస్పాన్స్ ను సొంతం చేసుకుంటుందో చూడాలి.

## ఇంట్రెస్టింగ్ గా "మార్టిన్ లూథర్ కింగ్" టీజర్!




టాలీవుడ్ నటుడు సంపూర్ణేష్ బాబు లేటెస్ట్ మూవీ, పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహించిన మార్టిన్ లూథర్ కింగ్ అక్టోబర్ 27, 2023న థియేటర్ల లో రిలీజ్ కానుంది. ఈరోజు, సినిమా టీజర్ ను మేకర్స్ ఆన్‌లైన్‌లో రిలీజ్ చేయడం జరిగింది. ఈ టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. విలేజ్ ప్రెసిడెంట్ పాత్ర కోసం పోటీ పడుతున్న వెంకటేష్ మహా మరియు నరేష్ మధ్య జరిగే తీవ్రమైన పోటీ చుట్టూ కథ తిరుగుతుంది. సంపూర్నేష్ బాబు ఓటు రిజల్ట్ డిసైడ్ ఓటు అవుతుంది. మార్టిన్ లూథర్ కింగ్ ఎవరికి ఓటు వేస్తారు. ఇద్దరు అభ్యర్థులు అతని సపోర్ట్ ను ఎలా గెలుచుకుంటారు అనే దానిపై స్టోరీ ఉండనుంది. టీజర్ లో బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ బాగుంది. ఈ చిత్రంలో వెంకటేష్ మహా, నరేష్, సంపూర్ణేష్ బాబులతో పాటు శరణ్య ప్రదీప్ కూడా కీలక పాత్రలో నటిస్తున్నారు. %చీమా% స్టూడియోస్, రిలయన్స్ ఎంటర్టైన్మెంట్ మరియు వెంకటేష్ మహా యొక్క మహాయాన మోషన్ పిక్చర్స్ లపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. స్మరణ్ సాయి ఈ చిత్రానికి సంగీతాన్ని సమకూర్చారు.

## పాన్ ఇండియా సినిమా అంటే సౌత్ ఒక్కటే దిక్కు!



బాలీవుడ్ హీరోలంతా సౌత్ ఇండస్ట్రీ వైపు ఎందుకు చూస్తున్నట్లు? అంటే ఇంతవరకూ సౌత్ లో మార్కెట్ కోసమే ఇలా చేస్తున్నారనే గట్టిగా వినిపించింది. తెలుగు.. తమిళ్.. కన్నడ తో పాటు మాలీవుడ్ లోనూ తమ సినిమాల్ని ప్రమోట్ చేసుకోవాలంటే? ఇక్కడి స్టార్ల మద్దతు అవసరం... ఇక్కడి వాళ్లతో స్నేహం అవసరం కాబట్టి ఇటుగా రౌండ్లు వేస్తున్నట్లు బాగా వినిపించిన మాట. కానీ అసలి సంగతి అది కాదని తెలుస్తోంది. కేవలం పాన్ ఇండియాలో! తమకి సక్సెస్ ఇవ్వ గల దర్శకులు ఇక్కడ మాత్రమే ఉన్నారు? అన్నది తాజా మాట. మరి బాలీవుడ్ లో అలాంటి దర్శకులు లేరా? అంటే లేరనే చెప్పాలి. ఒకప్పుడు హిందీ పరిశ్రమ పేరు అగ్రగామిగా వినిపించేది. కానీ హిందీ సినిమాలేవి సౌత్ లో కోట్ల వసూళ్లు సాధించిన చరిత్ర లేదు. ఇప్పటికీ ఆ ఘనత ఏ హిందీ సినిమాకి కూడా లేదు. అదే సౌత్ సినిమాలు నార్త్ లో బాక్సాఫీస్ ని షేక్ చేసిన సందర్భాలు ఈ మధ్య కాలంలో ఎన్నో కనిపిస్తున్నాయి. పాయల్ ఘోష్ అక్కడి ఆడియన్స్ దక్షిణాది సినిమాలకే ఏ స్థాయిలో పెద్ద పీట వేస్తున్నారో అద్దం పట్టినట్లే కదా. ఆ కోణంలో చూసినా ఉత్తరాది దర్శకుల కన్నా! దక్షిణాది దర్శకులదే అగ్ర స్థానం కనిపిస్తుంది. పాన్ ఇండియాలో సినిమా తీసి దాన్ని హిట్ చేయగల సత్తా కేవలం దక్షిణాది మేకర్లకు మాత్రమే సొంతమని ఇప్పటికే చాలా సినిమాలు రుజువు చేసాయి. సరిగ్గా ఈ పాయింట్ ని పట్టుకునే బాలీవుడ్ హీరోలు ఇటుగా టర్న్ తీసుకుంటున్నారు. షారుక్ ఖాన్ – అట్లీతో 'జవాన్' తీయడం వెనుక అసలు కారణం అదే. అమిర్ ఖాన్..సల్మాన్ ఖాన్ నటులు సౌత్ మేకర్స్ వైపు ఆసక్తి చూపించడానికి అదే కారణం. ఇంకా ఎంతో మంది బాలీవుడ్ నటులు తెలుగు.. తమిళ సినిమాలు చేయడం వెనుక స్ట్రాటజీ అదే. వాస్తవానికి ఇక్కడి ప్రతిభని కరణ్ జోహార్ లాంటి వారు బాలీవుడ్ కి తీసుకెళ్లిపోవాలని ముందుగానే స్కెచ్ వేసారు. కానీ అది గమనించిన రాజమౌళి ఆ ఛాన్స్ వాళ్లకి ఇవ్వలేదు. తాను తీసే ఏ పాన్ ఇండియా సినిమా అయినా తెలుగు నుంచే వెళ్లాలని బలంగా సంకల్పించి ముందుకెళ్తున్నారు. ఇంకా సుకుమార్.. ప్రశాంత్ నీల్..లోకేష్ కనగరాజ్ లాంటి వారు కూడా సొంత పరిశ్రమల నుంచి తమ సినిమాలు విశ్వవ్యాప్తం అవ్వాలని భావిస్తున్నారు.

## బాలీవుడ్ కూడా ఒక స్కాం అనేసాడు



500 కోట్లు.. 1000 కోట్లు అంటూ వసూళ్ల లెక్కలు చెబుతున్నారు. ఇటీవల విడుదలైన అగ్రహీరో నటించిన రెండు సినిమాలు 1000 కోట్ల క్లబ్ లో అడుగుపెట్టాయని ప్రకటించారు. అంతకుముందు కొన్ని సినిమాలకు ఇదే తరహా ప్రకటనలు వెలువడ్డాయి. అయితే ఈ ప్రచారాన్ని నమ్మేదెలా? ఇందులో నిజం ఎంత? ఆయా సినిమాల వసూళ్లు నిజంగానే ఆ స్థాయిని చేరుకున్నాయా? అంటే ఇప్పుడు సందిగ్ధత వ్యక్తమవుతోంది. బడ్జెట్లు.. బాక్సాఫీస్ ఓపెనింగులు.. తొలి వీకెండ్.. తొలి వారం వసూళు అంటూ నానా హంగామా క్రియేట్ చేస్తున్నారు. అయితే ఇవన్నీ నిజాలేనా? అంటే తాజాగా వివేక్ అగ్నిహోత్రి చేసిన కామెంట్లను బట్టి అదంతా ఉత్తుత్తేనని అనుకోవాల్సి ఉంటుంది. ఇవన్నీ తప్పుడు ప్రచారమేనంటూ.. మరోసారి అతడు డిబేట్ కి తెర లేపాడు. కాశ్మీర్ ఫైల్స్ – వ్యాక్సిన్ వార్ లాంటి రియలిస్టిక్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు అతడు. ఇప్పుడు వ్యాక్సిన్ వార్ ప్రమోషన్స్ లో అగ్నిహోత్రి కామెంట్లు హాట్ టాపిక్ గా మారాయి. పాయల్ ఘోష్ ప్రఖ్యాత దర్శకనిర్మాత వివేక్ రంజన్ అగ్నిహోత్రి తన తాజా వీడియోతో హిందీ చిత్ర పరిశ్రమలో ఆసక్తికర సంభాషణకు తెర తీసారు. ఈ వీడియోలో అతడు బాలీవుడ్ స్కామ్ అని సంబోధించాడు. ఈ చర్చలో ఇటీవల విడుదలైన ది వ్యాక్సిన్ వార్ వసూళ్లను స్కామ్ ఎలా ప్రభావితం చేసిందనే దానిపై ధైర్యంగా మాట్లాడాడు. చాలా సినిమాలకు హైప్ క్రియేట్ చేసి ప్రచారం చేయడం వల్ల ఇతర సినిమాలు సరిగా ఆడలేదనే భావన ప్రజల్లో ఉంటుందని కూడా అగ్నిహోత్రి ఆవేదన చెందాడు. నిజమే.. మా సినిమా 500 కోట్లు.. 1000 కోట్లు అని లెక్క చెబుతుంటే .. సాధారణంగా ఆడే సినిమాల విషయంలో ప్రజలు ఏమనుకుంటారో ఊహించగలం. ఇక అగ్నిహోత్రి వ్యాఖ్యలపై ప్రభాస్ అభిమానులు తమదైన శైలిలో విరుచుకుపడుతున్నారు. ది వ్యాక్సిన్ వార్ లో నానా పటేకర్, సప్తమి గౌడ, రైమా సేన్, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రం భారతదేశం వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసిన కరోనా క్రైసిస్ సమయంలోని కథను ఆవిష్కరించింది. పల్లవి జోషి – ఐ యామ్ బుద్ధ నిర్మించిన ఈ చిత్రం హిందీ, తమిళం, తెలుగులో 28 సెప్టెంబర్ 2023న విడుదలైంది.

## మెగాస్టార్-మెగా పవర్ స్టార్ 2024-25



మెగాస్టార్ చిరంజీవి -మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానుల్ని అలరించేది 2024 ముగింపులోనేనా? అలా సాధ్యంకాని పక్షంలో 2025లోనే సాధ్యమవుతుందా? తాజా సన్నివేశం నేపథ్యంలో తండ్రీ-కొడుకులు కూడా డైలమాలో పడ్డారా? అంటే అవుననే టాక్ వినిపిస్తుంది. చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో 'గేమ్ ఛేంజర్' పై ఎలాంటి నీలి నీడలు కమ్ముకున్నాయో కనిపిస్తున్నదే. గత ఏడాదే మొదలైన సినిమా 2023 లో రిలీజ్ ఖాయమనుకున్నారు. కానీ అది జరిగే పని కాదని తేలిపోయింది. పాయల్ ఘోష్ మరి 2024 లోనైనా రిలీజ్ అవుతుందా? అంటే అదీ సందేహంగానే కనిపిస్తోంది. 2024 లో సాధ్యంకాకపోతే 2025లోనే అభిమానుల్ని అలరించేది అన్నది మరో వాదన. గేమ్ ఛేంజర్ విషయంలో అసలేం జరుగుతుందో అర్థంకాని సన్నివేశం కనిపిస్తుంది. చివరికి చిత్ర నిర్మాత దిల్ రాజు కూడా రిలీజ్ కి వచ్చినప్పుడు చూసుకుందాం లే! అప్పటివరకూ ఆ డిస్కషన్ అనవసరమైంది అన్నట్లుగానే ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు. దీంతో మెగా అభిమానుల్లో నిరుత్సాహం రెట్టింపు అయింది. అప్పటివరకూ 2033 లోసాధ్యం కాకపోతే 2024 ఆరంభంలోనైనా వస్తుందనే నమ్మకం ఉండేది. కానీ రాజుగారు వ్యాఖ్యలు..తాజా సన్నివేశం చేస్తుంటే అదైనా జరుగుతందా? అన్న కొత్త డౌట్ మొదలైంది. ఇప్పటివరకూ సినిమా షూటింగ్ ఎంత వరకూ పూర్తయిందో సరైన క్లారిటీ లేదు. ప్రస్తుతానికి షూటింగ్ జరగలేదు. తిరిగి ఎప్పుడు మనప్రారంభమవుతుందో కూడా తెలియన సన్నివేశం కనిపిస్తోంది.

## 4 రోజుల్లో 43 కోట్లతో "స్కంద"




టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని ప్రధాన పాత్రలో, డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వం లో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్టైనర్ స్కంద. ఈ చిత్రం థియేటర్ల లో మంచి హోల్డ్ తో దూసుకు పోతుంది. 4 రోజుల్లో ఈ సినిమా వరల్డ్ వైడ్ గా 43.9 కోట్ల రూపాయల వసూళ్లను రాబట్టడం జరిగింది. అయితే నేడు కూడా సెలవు దినం కావడం తో మంచి వసూళ్లను రాబట్టే అవకాశం ఉంది. ఈ చిత్రం లో యంగ్ బ్యూటీ శ్రీ లీల హీరోయిన్ గా నటించగా, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ లు కీలక పాత్రల్లో నటించారు. మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై నిర్మించడం జరిగింది. ఈ చిత్రం లాంగ్ రన్ లో ఎలాంటి వసూళ్లను రాబడుతుందో చూడాలి.

bahujan bazaar
బహుజన బజార్
www.bahujanbajaar.in
bahujan bazaar



మిత్రులందరికీ జై భీం,

మన పోరాట యోధురాలు ఝల్‌కరీ భాయీ చరిత్రను వక్రీకరించి ఝాన్సీలక్ష్మీబాయి చరిత్రను మన చేత ప్రచారం చేయించిన విషయం మీకు తెలుసు దీనికీ కారణం మన రచయితలను మనం ప్రోత్సహించకపోవడం. అదేవిధంగా మన రచనలు ప్రతి ఊరులో అందుబాటులో లేకపోవడం వల్ల మన బహుజనవాదం వెనుకబడుతున్న విషయం కూడా మన అందరికి తెలుసు.

అందువల్ల బహుజన రచనలను అన్నింటిని మీరు ఆర్డరు చేసిన వెంటనే మీకు అందించే విధంగా చేద్దాం. బహుజన రచయితలను ఆర్థికంగా బలోపేతం చేయడం వల్ల మన చరిత్రలను వెలికితీసే విధంగా చేద్దాం. పుస్తకాలను కొనండి, చదవండి, హాస్టల్ పిల్లలకు బహుమానం ఇవ్వండి.

లాభాలు

బహుజన బజార్‌లో పుస్తకాలు కొనండి, చదవండి, చదివించండి. హాస్టల్ పిల్లలకు బహుమతిగా ఇవ్వండి

ఉచితం: రూ.1000/- తో సభ్యత్వం తీసుకున్న వారికి సంవత్సర కాలంలో పుస్తకాల రవాణా ఖర్చులు ఉచితం.
రూ.500/- లకు పైన కొనుగోలు చేసే పుస్తకాలపై రవాణా ఖర్చులు ఉచితం.

ప్రతి యొక్క బహుజనుడు కనీసం ఒక పుస్తకాన్ని కొని హాస్టల్ పిల్లలకు ఉచితంగా ఇచ్చి బహుజనాభివృద్ధి తోడ్పడండి.

జై భీం, జై పూలే, జై బహుజన

డాక్టర్ కె.శివ భాగ్యారావు బహుజన IRS-vrs
చైర్మన్, స్నేహా గ్రూప్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989